


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 7, పేజీలు - 08
మంగళవారం, ఏప్రిల్ 30, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## టెక్ హబ్‌ను ట్యాంకర్ హబ్ చేశారు

### - నీటి కోసం రాజకీయాలా? అన్న మోదీ



**బెంగుళూరు (ప్రశ్న న్యూస్)** ర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ రాష్ట్ర ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేశామా అని పశ్చాత్తాప పడుతున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ టెక్ సిటీని ట్యాంకర్ సిటీగా మార్చిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. సిలికాన్ సిటీ బెంగళూరులో నీటి ఎద్దడి ఎక్కువ అయ్యిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ప్రముఖ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాంగ్రెస్ ప్రభుత్వం మీద, కర్ణాటకలోని సిద్ధరామయ్య ప్రభుత్వం మీద ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంతకాలం అయినా 6లో

# సీఎంకు సమన్లు

### - సమన్లపై స్పందించిన రేవంత్ రెడ్డి

- రిజర్వేషన్ల అంశం మీద అమిత్ షా ఫేక్ వీడియో వైరల్‌గా మారిందని బీజేపీ ఫిర్యాదు
- కాంగ్రెస్ నేతలే ఆ ఫేక్ వీడియోను క్రియేట్ చేశారని ఫిర్యాదు
- పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసుల నోటీసులు
- లోక్ సభ ఎన్నికల్లో గెలిచేందుకు ఢిల్లీ పోలీసులను ప్రయోగిస్తున్నారని ఆరోపణ
- బీజేపీపై పోరాడే వారికి అమిత్ షా నోటీసులు ఇస్తున్నారన్న రేవంత్ రెడ్డి
- బీజేపీని ప్రశ్నించినందుకే తమకు నోటీసులు ఇచ్చారని వ్యాఖ్య

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పోలీసులు సమన్లు ఇచ్చారు. సోమవారం (ఏప్రిల్ 29) హైదరాబాద్ లోని గాంధీ భవన్ కు ఢిల్లీ పోలీసులు వచ్చి కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జికి, రేవంత్ రెడ్డికి సమన్లు అందించారు. సీఆర్పీసీ 91 ప్రకారం ఢిల్లీలో పోలీసులు ఈ నోటీసులు ఇచ్చినట్లు తెలిసింది. అమిత్ షాకు చెందిన ఓ ఫేక్ వీడియో కేసులో ఢిల్లీ పోలీసులు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ విభాగం ఆ వీడియోను బాగా వైరల్ చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. అమిత్ షా సిద్దిపేట సభలో వ్యాఖ్యలను వక్రీకరించారని ఆరోపిస్తున్నారు. రిజర్వేషన్లు తొలగిస్తాం అన్నట్లుగా వీడియోను రూపొందించారు. ఈ వ్యవహారంపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సీరియస్ అయి విచారణకు ఆదేశించినట్లు సమాచారం. అందులో భాగంగానే ఢిల్లీ పోలీసులు రేవంత్ రెడ్డికి సమన్లు ఇచ్చారు. మే 1న విచారణకు హాజరు కావాలని ఆదేశించినట్లు తెలిసింది.దీని పై స్పందించిన రేవంత్ రెడ్డి ఢిల్లీ పోలీసులు ఇచ్చిన నోటీసుల 6లో



## చంద్రబాబుకు ఓటు వేస్తే అన్ని పథకాలు ఆగిపోతాయి



- అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత చంద్రబాబుదన్న జగన్
- ఇవి పేదలకు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలని వ్యాఖ్య
- చంద్రబాబుకు ఓటేస్తే చంద్రముఖి మళ్లీ లేస్తుందన్న జగన్

వైసీపీకి ఓటు వేస్తేనే అన్ని సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. చంద్రబాబుకు ఓటు వేస్తే అన్ని పథకాలు ఆగిపోతాయని చెప్పారు. 2014 ఎన్నికల్లో ఇదే కూటమి దొంగ హామీలతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. చంద్రబాబును నమ్మితే ప్రజల జీవితాలు 'గోవిందా.. గోవిందా' అని అన్నారు. అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత చంద్రబాబుదని విమర్శించారు. 6లో

## కేటీఆర్ బండారమంతా బయటపెడతా

### - కేటీఆర్ పై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



6లో

## ప్రతిపక్షాలవి కులతత్వ, కుటుంబ రాజకీయాలు

- ఖమ్మం బహిరంగసభలో జేపీ నడ్డా
- రాష్ట్రంలో అవినీతి, అసమర్థ పాలన
- బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై నిప్పులు
- బీజేపీ అభివృద్ధికే ప్రాధాన్యం



**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** దేశంలోని ప్రతిపక్ష పార్టీలు కులతత్వ, కుటుంబ రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాయని, బీజేపీ మాత్రం అభివృద్ధి రాజకీయాలు చేస్తోందన్నారు పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా. తెలంగాణలోని కొత్తగూడెం, మహబూబాబాద్‌లో నిర్వహించిన బహిరంగ సభలో పార్టీ శ్రేణులు ఉద్దేశించి జగత్ ప్రకాశ్ నడ్డా మాట్లాడారు. మూడోసారి మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తెలంగాణతోపాటు యావత్ దేశం అవకాశం కల్పించిందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అవినీతి కూపంగా మార్చేశారని దుయ్యబట్టిన నడ్డా.. బీజేపీతోనే రాష్ట్ర, దేశాభివృద్ధి సాధ్యమన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సంబంధించిన ఫేక్ వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని, వీటికి ప్రజలే సరైన బుద్ధి చెబుతారన్నారు. ఎన్‌డీఏ కూటమిని నుంచి ప్రధానిగా మోదీని తాము నిర్ణయించుకున్నామని మరీ ఇండియా కూటమి నుంచి ప్రధాని ఎవరని ఆయన ప్రశ్నించారు. ఎన్‌డీఏ కూటమి ప్రజా సేవ కోసం ఏర్పాటైందని అహంకార కూటమి అధికారం కోసం మాత్రమే ఏర్పాటైందన్నారు. మోదీ అవినీతిని నిర్మూలించడంలో బిజీగా ఉన్నారని కూటమి నేతలు మాత్రం అవినీతి పరులను రక్షించడంలో బిజీగా ఉన్నారని దుయ్యబట్టారు. యూపీఏ హయాంలో రోజుకో అవినీతి కేసు వెలుగులోకి వచ్చేదని పదేళ్ల ఎన్‌డీఏ హయాంలో ఒక్క అవినీతి కేసు కూడా లేదన్నారు. మోడీ ప్రభుత్వం చెప్పిందీ, చెప్పనిదీ కూడా చేస్తోందన్నారు. ఇండియా కూటమి రాజవంశ, అవినీతి పార్టీల సమూహమన్న నడ్డా కూటమి నేతల్లో సగం మంది జైల్లో ఉంటే సగం 6లో

## గాంధీ భవన్ వద్ద గాడిద గుడ్డు

### - కొత్త ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో లోక్సభ ఎన్నికల సమయంలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీని, బీజేపీ టార్గెట్ చేస్తుంటే, కేంద్రంలోని బిజెపి రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చెప్పే ప్రయత్నం చేస్తుంది. అందులో భాగంగా గాంధీభవన్లో గాడిదగుడ్డు అంటూ పెద్ద గుడ్డును ఏర్పాటు చేసి బీజేపీని టార్గెట్ చేసింది. కాంగ్రెస్ పార్టీ 6లో

## ఇళ్ల వద్దనే పెన్షన్ల పంపిణీ సాధ్యమే

### - సిబ్బంది ఉన్నా, ఇంటి వద్దే పెన్షన్ ఎందుకివ్వరు.?

- ఏప్రిల్ నెలలో పెన్షన్ల పంపిణీ ప్రహసనంలా మారిన వైనం
- సచివాలయాల వద్ద పెన్షన్లు ఇచ్చిన ప్రభుత్వం
- పలువురు వృద్ధుల మృతి
- మీరే కారణం అంటూ ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకున్న అధికార, విపక్షాలు
- ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ పెద్ద కష్టమైన పనేం కాదంటూ వివరాలు తెలిపిన చంద్రబాబు
- ఈసీ ఆదేశాలు పట్టించుకోరా అంటూ చంద్రబాబు ఫైర్



**గూడూరు (ప్రశ్న న్యూస్)** పెన్షన్ పంపిణీలో ఏపీ ప్రభుత్వం నిర్ణయంపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ చేసే సిబ్బంది ఉన్నప్పటికీ వైసీపీ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీ వ్యాప్తంగా 1.26 లక్షల సచివాలయం సిబ్బంది, 15 వేల మంది పంచాయతీ కార్యదర్శులు, 5 వేల మంది వెలుగు సిబ్బంది, 5 వేల మంది వ్యవసాయ సిబ్బంది, 3 వేల మంది హార్టికల్చర్ సిబ్బంది గ్రామ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. వీరితో పెన్షన్ పంపిణీ చేయిస్తే ఒక్కొక్కరు 45 మందికి మాత్రమే పెన్షన్ ఒక్కరోజులో ఇవ్వొచ్చని చంద్రబాబు స్పష్టం చేశారు.

**సీఎం జగన్ బాధ్యతలు విస్మరించి, శవ రాజకీయాలా?** 6లో

## ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపేయాలి

### - ఏపీలో ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టు భారీ షాక్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** మరో 14 రోజుల్లో ఎన్నికలకు సిద్ధమవుతున్న ఏపీలో ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టు సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే రాష్ట్రంలో ఇసుక తవ్వకాలపై పలు వివాదాలు, విమర్శల పర్వ నెలకొన్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రాష్ట్రంలోఇసుక అక్రమ తవ్వకాలపై గతంలో జాతీయ హరిత ట్రైబ్యునల్ లో కేసు దాఖలు కావడంతో స్పందించి ఆదేశాలు చేసింది. దీనిపై సుప్రీంకోర్టు స్పందించింది. రాష్ట్రంలో అనుమతుల్లేకుండా భారీగా చేపడుతున్న ఇసుక తవ్వకాల కారణంగా పర్యావరణానికి హాని కలుగుతోందంటూ పలువురు గతంలో జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ) ని ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన ట్రైబ్యునల్ అలాంటి తవ్వకాలను వెంటనే నిలివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే ఎన్జీటీ ఆదేశాల తర్వాత కూడా తవ్వకాలు జరుగుతుండటంతో కోర్టుల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలో సుప్రీంకోర్టులో 6లో

## బీజేపీకి 200 సీట్లు దాటవు, కూటమికీ మెజారిటీ రాదు

### - కేసీఆర్ కీలక వ్యాఖ్యలు

- ఖమ్మం పట్టణంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్డు షో
- బీఆర్ఎస్ హయాంలో ఎక్కడ చూసినా వరికోతలు కనిపిస్తే
- ఇప్పుడు కరెంట్ కోతలు ఉన్నాయన్న కేసీఆర్
- హరీశ్ రావు సవాల్‌కు రేవంత్ రెడ్డి తోక ముడిచారు
- చాయ్ హోటల్ వద్ద ఆగి, స్థానికుల సమస్యలు విన్న కేసీఆర్



**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో వరి పంట పంజాబ్ తో పోటీ పడే స్థితిలో 3.5 కోట్ల టన్నుల ధాన్యం పండించామని మాజీ సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. ఆ సమయంలో ధాన్యం కొనుగోలు కోసం ఎంపీ నామా నాగేశ్వరరావు అధ్వర్యంలో కేంద్ర పెద్దలను అడిగితే కేంద్రం కొనలేదని.. పైగా కేంద్రమంత్రి నూకలు 6లో

## ఏపీ సీఎం జగన్ ప్రధాని మోదీకి దత్తపుత్రుడు

### - రాజమండ్రిలో వైఎస్ షర్మిల ఫైర్

**రాజమండ్రి (ప్రశ్న న్యూస్)** తన సోదరుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీకి దత్తపుత్రుడు అని వైఎస్ షర్మిలా రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాజమండ్రి లో రోడ్ షో, భారీ బహిరంగ సభలో పాల్గొన్న సందర్భంగా ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల మాట్లాడుతూ చంద్రబాబు, జగన్, పవన్ కళ్యాణ్ ముగ్గురు బీజేపీ వారసులే అని బీ అంటే బాబు, జే అంటే జగన్, పీ అంటే పవన్ అని ఆమె అన్నారు. ఆంధ్ర నా పుట్టిన ఇళ్లు, తెలంగాణ నా మెట్టినిల్లు అన్నారు. ప్రత్యేక హోదా సాధన కోసం, ఏపీలో ప్రశ్నించే గొంతుక కోసం వైఎస్సార్ బిడ్డ తిరిగి వచ్చిందన్నారు. షర్మిల మాట్లాడుతూ 'కాంగ్రెస్ తోనే హోదా సాధ్యం. 10 ఏళ్లు హోదా ఇస్తామని మాట తీసుకొని ఇక్కడకు అడుగు పెట్టాను. అధికారంలోకి వస్తే 2.25 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. వృద్ధులకు 4 వేలు పెన్షన్, వికలాంగులకు 6 వేల పెన్షన్ ఇస్తాం. ప్రతి పేద మహిళ ఫ్యామిలీకి పక్కా ఇళ్లు కట్టించి ఇస్తాం. రాజమండ్రి ఎంపీగా గిడుగు రుద్రరాజు ను భారీ మెజారిటీ తో గెలిపించండి. అవసరం అయితే హోదా కోసం ఢిల్లీలో గిడుగు 6లో



## ఎండ తీవ్రత అధికంగా ఉంది ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి: మంత్రి సీతక్క



**ములుగు.(ప్రశ్న న్యూస్.)** ఉదయం 9 గంటల నుంచే భానుడు తనఉగ్ర రూపాన్ని చూపుతున్నాడు అని కూలీ పనులకు వెళ్ళే వారు త్వరగా పని ముగించుకుని ఇంటికి చేరుకోవాలని కోరారు ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని ప్రజలంతా మరింత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పెరగుతున్న ఉష్ణోగ్రతలు వృద్ధులు, చిన్న పిల్లలపైన తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. తగిన జాగ్రత్తలు పాటించాలని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆవసరమైతెనే ఇండ్ల నుంచి బయటకు రావాలని లేక పోతే రావద్దని మంత్రి సూచించారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగిన పరిష్కరించాలి: కలెక్టర్ ఇలా త్రిపాటి



ములుగు (ప్రశ్న న్యూస్) కలేక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (20), ఇతర శాఖలకు సంబంధించినవి (08) మొత్తం (28) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి లతో కలిసి స్వీకరించారు.ప్రజలనుండి. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

## మానుకోట ఎంపీ గా బలరాం నాయక్ గెలుపు, రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

**- తుమ్మల నాగేశ్వరరావు**



**ములుగు (ప్రశ్న న్యూస్)** మహబూబాబాద్ పార్లమెంట్ ఈరోజు నర్సంపేట నియోజకవర్గ దుగ్గొండి మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికలు సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి.పోరిక బలరాం నాయక్ మరియు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఈ సమావేశంలో పెద్ద ఎత్తున మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## వైసిపి పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా సిద్ధం

**ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావ్**



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజలను నమ్మించి మోసగించడంలో సిద్ధహస్తుడనే విషయం ప్రజలంతా గ్రహించారని, జరగబోయే ఎన్నికల్లో వైసిపిని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. చిట్టమూరు మండలంలోని ఆర్వపాలెంలో ఎన్డీఏ అభ్యర్థుల విజయం కోరుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలకే దిక్కు లేదని, కొత్తగా హామీలు ఇవ్వడం సిగ్గు చేటన్నారు. వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని రాష్ట్రం సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి అవసరం ఎంతైనా ఉందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు కు కమలం గుర్తు పై, గూడూరు నియోజకవర్గ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ కు సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ, కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్ర రెడ్డి, జనసేన నాయకులు క్రాంతి, అక్బర్, వేణు, పవన్, గోపాల్, రాము యుగంధర్ రెడ్డి, మునిబాబు తదితరులు పాల్గొన్నారు.



## స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ ( ఎస్ ఎస్ టి ) చెక్ పోస్టులను తనిఖీ చేసిన ఎన్నికల వ్యయ పరిశీలకులు రామ్ కుమార్ గోపాల్



**ములుగు (ప్రశ్న న్యూస్)** సోమవారం లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో 16- మహబూబాబాద్ పార్లమెంటరీ పరిధిలోని 109 ములుగు అసెంబ్లీ నియోజకవర్గంలో మల్లంపల్లి , వెల్తుర్లపల్లి క్రాస్ రోడ్ లోని స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ ( ఎస్ఎస్ టి ) చెక్ పోస్టులను ఎన్నికల వ్యయ పరిశీలకులు రామ్ కుమార్ గోపాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల వ్యపరిశీలకులు రామ్ కుమార్ గోపాల్ పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తనిఖీ చేసే సమయంలో వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో విజయ భాస్కర్ , సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు , ఎస్ ఎస్ టి సిబ్బంది , ఇతర అధికారులు పాల్గొన్నారు

## కూటమి అభ్యర్థుల గెలుపుకు బిజెపి నాయకులు విస్తృత ప్రచారం

**- నాయుకులకు మంగళ హారతులతో స్వాగతం**



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి అవినీతి అవినీతి పాలన చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టి అభివృద్ధి పాలన అందించే ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో బిజెపి నాయకులు ఓటర్లను కోరారు. సోమవారం గూడూరు



ఒకటో పట్టణ ప్రాంతంలో టౌన్ అధ్యక్షుడు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు గడపగడపకు వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీ అమలపరిచిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందిస్తూ ఇంటింటి ప్రచారాన్ని విస్తృతంగా చేపట్టారు. ముఖ్యంగా తూర్పు వీధి, సంయుక్త నగర్, బాలాజీ నగర్, బ్రాహ్మణ వీధి, పూల తోట ప్రాంతాల్లో ప్రచారం చేపడుతూ స్థానిక నాయకులను, యువతతో కలిసి నరేంద్ర మోడీ దేశాభివృద్ధి కోసం చేస్తున్న అభివృద్ధి పనులు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ ప్రచారంలో భాగంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతాయి అన్నారు. ఎన్డీఏ కూటమి తిరుపతి బిజెపి ఎంపీగా పోటీ చేస్తున్న వరప్రసాదరావు, గూడూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సునీల్ కుమార్ లను భారీ మెజార్టీతో గెలిపించాని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో బిజెపి నాయకులకు వాడవాడలా మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. మే నెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి బిజెపి ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న అనుభవజ్ఞులు డాక్టర్ వరప్రసాద్ రావు గుర్తు కమలం,స్థానికుడు,అందరితో ఆప్యాయంగా ఉండే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సునీల్ కుమార్ గుర్తు సైకిల్ పై ఆలోచించి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి అవినీతి వైయస్సార్ ప్రభుత్వాన్నికి చరమ గీతం పాడాలని ప్రచారంలో కోరారు. ఈ ప్రచార ఎన్నికల కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు, టౌన్ ఉపాధ్యక్షులు.సురేష్ బాబు, టౌన్ ఓ బి సి అధ్యక్షులు కటికాల సురేష్, ఆల్ ఇండియా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మధిర సునీల్ కుమార్, ఓబిసి ఉపాధ్యక్షులు రావుల శీనయ్య గౌడ్, యువమోర్చా శంకర్, చంద్ర, కిరణ్, మల్లికార్జున శివ, బిజెపి మహిళలు, కార్యకర్తలు, విరివిగా పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం పార్టీకి రాజీనామా చేసిన ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి ఎర్రం శ్రీనివాస్



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ నాయకులు ఎర్రం శ్రీనివాస్ 2004 సంవత్సరం నుండి పార్టీలో పనిచేస్తూ పార్టీ సహకారంతో అంచలంచెలుగా ఎదిగిన నాయకుడు పార్టీ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి గాను, జిల్లా కమిటీ లో బాధ్యతలు చేపట్టి ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలకవర్గాల ను ఎండగట్టి ప్రజా పోరాటాల ద్వారా అనేక సమస్యలను పరిష్కరించి మండల ప్రాథమిక పాఠశాల ఇందిరా నగర్ స్కూల్ ను నిర్మాణం జరిగేంతవరకు పోరాటాలు నిర్వహించి స్కూల్ బిల్డింగ్ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించారు. 2004 నుండి2024 వరకు జరిగిన ప్రజా పోరాటాల్లో నాకు సహకరించిన ప్రజలకు, పార్టీ సభ్యులకు, మండల కమిటీ సభ్యులకు జిల్లా కమిటీ నాయకులకు ధన్యవాదములు తెలియజేస్తూ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు.

## రాగిడి లక్ష్మారెడ్డి ని మల్కాజిగిరి ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపిద్దాం:ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా చర్లపల్లి డివిజన్ శివ సాయి నగర్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీ తో మల్కాజిగిరి నియోజకవర్గం పార్లమెంటు సభ్యునిగా గెలిపించాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర రావు పేద మధ్యతరగతి ప్రజలకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి, తెలంగాణ అభివృద్ధిలో ముందుండి నిలిచారని, పది సంవత్సరాల పరిపాలనలో ప్రజలకు ఏ కష్టం లేకుండా చూసుకున్నారని, ముఖ్యంగా వేసవి కాలంలో, కరెంటు, త్రాగునీరుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకున్నారని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను కష్టాల పాలు చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్పాలంటే మనమందరం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డి ని బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించుకోవలసిన బాధ్యత మనందరి పై ఉందని ఈ సందర్భంగా ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసింది ఏమి లేదని అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నేమురి మహేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు డప్పు గిరి బాబు ,ప్రధాన కార్యదర్శి సార అనిల్ ,శివ కుమార్, శ్రీకాంత్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రులు జేపీ నడ్డా, కిషన్‌రెడ్డిల సమక్షంలో బీజేపీలో చేరిన గాజులరామమారం కార్పొరేటర్ రావుల శేషగిరి రావు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ పార్టీకి చెందిన 125 గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి రావు సోమవారం నిజాంపేట్‌లో జరిగిన బీజేపీ ఎన్నికల ప్రచార రోడ్‌షోలో ముఖ్య అతిథులుగా హాజరైన కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్‌రెడ్డిల సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రులు కార్పొరేటర్ రావుల శేషగిరికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రధాని మోడీ పథకాలు, పాలనపట్ల ఆకర్షితులై డివిజన్ ప్రజల, కార్యకర్తల అభీష్టం మేరకు బీజేపీ పార్టీలో చేరినట్లు కార్పొరేటర్ రావుల శేషగిరి రావు తెలిపారు.

## రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

**- దేశాయ్ గురు రాజారావు, కాసిం వలి**

నందవరం మండలంలో జగ్గాపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ ఇంటింటా ప్రచారం భాగంగా కాసిం వలి గురు రాజారావు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు సైకిల్ గుర్తుకు రెండు ఓట్లు వేసి వేయించాలని ఇంటింట ప్రచారంలో నారా చంద్రబాబు నాయుడు మేనిపెస్టో లో సూపర్ సిక్స్ పథకాలు వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ప్రజలు గమనించే రాష్ట్రం బాగుండాలంటే నారా చంద్రబాబునాయుడుని గెలిపించుకోవాలని ప్రజలకు సూచించారు మే 13న సైకిల్ కి రెండు ఓట్లు వేయించి ఎమ్మెల్యేగా జయ నాగేశ్వర్రెడ్డిని ఎంపీగా పత్తి నాగరాజును గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, దావీదు కొట్టాల రంగన్న బోయ నర్సింహులు సాదిక్, తోట పందు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కబడ్డీ టోర్నమెంట్లో విజేతలకు బహుమతులు..



**కౌతాళం** మండల పరిధి రౌదూరు గ్రామంలో అంపయ్య పండగ సందర్భంగా కొంతమంది యువత ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. 29 వ తేదీ సోమవారం ఫైనల్ కబడ్డీ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ఆదోని టీం గెలుచుకుంది. రెండవ బహుమతి కరణి టీమ్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఇరు జట్లు టీం కెప్టెన్స్ మాట్లాడుతూ ఇలాంటి కబడ్డీ టోర్నమెంట్లో మరెన్నో రౌదూరు గ్రామానికి చెందిన యువత నిర్వహించాలని వారు అన్నారు. ఇలాంటి కబడ్డీ పోటీలు నిర్వహించినందుకు మేమంతా ఆనందిస్తున్నాము అని అన్నారు. కరణి గ్రామానికి చెందిన యువకులు రెండవ బహుమతి గెలుపొందినందుకు గ్రామంలో పెద్దలు కరిణి కబడ్డీ టీం పోటీలో గెలుపొందని యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, హనుమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బాబుకు ఓటు వేస్తే పథకాలు గోవిందా

- పేద కుటుంబాల భవిష్యత్తును మార్చే ఎన్నికలివి - బాబుకు ఓటు... మీ కుటుంబాలకు చేటు
- పేదల వ్యతిరేకులను ఓడించేందుకు మీరు సిద్ధమా ?
- అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం కొత్తూరు జంక్షన్‌లో ఎన్నికల ప్రచార సభలో సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి





**చోడవరం** అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం కొత్తూరు జంక్షన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మన చోడవరం సిద్ధమేనా. ఇంతటి మండుటెండలో కూడా ఇంతటి అభిమానంతో ఈ సభకు వచ్చి ఆత్మీయతలను పంచిపెడుతున్న నా ప్రతి అక్కకూ, నా ప్రతి చెల్లెమ్మకూ, నా ప్రతి అవ్వకూ, ప్రతి తాతకూ, నా ప్రతి సోదరుడికీ, స్నేహితుడికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పేద కుటుంబాల భవిష్యత్తును మార్చే ఎన్నికలివి

కేవలం మరో రెండు వారాల్లో కురుక్షేత్ర మహాసంగ్రామం జరగనుంది. ఈ జరగబోతున్న ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావు. మనం వేసే ఓటుతో రాబోయే 5 ఏళ్లలో మీ ఇంటింటి అభివృద్ధిని, పేద కుటుంబాల భవిష్యత్తును, పేదల తలరాతలను నిర్ణయించబోయే ఎన్నికలు ఇవి అని ప్రతి ఒక్కరూ కూడా గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను.

## బాబుకు ఓటేస్తే పథకాలకు ముగింపే

ఈ ఎన్నికల్లో జగన్ కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపు, మళ్లీ మోసపోవటమే.

ఇదీ చంద్రబాబు గత చరిత్ర చెబుతున్న సత్యం. ఇదే మళ్లీ మోసం చేసేందుకు సాధ్యం కాని హామీలతో ఇప్పుడు చంద్రబాబు మేనిఫెస్టో ద్వారా చెబుతున్న సత్యం. ఈ విషయం ప్రతి ఒక్కరూ కూడా గుర్తెరగమని కోరుతున్నాను. బాబును నమ్మటం అంటే కొండచిలువ నోట్లో తలకాయపెట్టినట్లే అన్నట్టుగా ప్రతి ఒక్కరూ కూడా గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను.

## పేదల వ్యతిరేకులను ఓడించేందుకు మీరు సిద్ధమా ?

మరి మన చోడవరంలో మీరంతా మీ ఇంటింటి భవిష్యత్తును రక్షించుకునేందుకు, ఆ పేదల వ్యతిరేకులను ఓడించేందుకు మీరంతా సిద్ధమేనా?..

పేదలకు జై కొడుతున్న ఓ అవ్వ, ఓ అక్క, ఓ అన్నా.. మీరంతా చెప్పాలి.. ఓ బిందెడు పన్నీరు తీసుకెళ్లి బూడిదలో పోస్తే ఏమవుతుంది? ఆ బిందెడు పన్నీరు కాస్తా గోవిందా గోవింద.. ఈరోజు మనం మాట్లాడుకోబోయే విషయం కూడా ఆ గోవిందా గోవింద గురించే. ఈ తిరుపతిలో ఏడుకొండలుపై ఉన్న స్వామికి చెప్పే గోవింద నామం కాదు ఈ గోవిందా గోవింద ఏంటో తెలుసా? మన చంద్రబాబును నమ్మితే ప్రజల జీవితాలు ఏమవుతాయో, గతంలో ప్రజలు ఎలా చెడిపోయారో, ఆయన మోసానికి ప్రజల బతుకులు ఎలా అతలాకుతలం అయ్యాయో చెప్పే గోవిందా గోవింద.మరి చంద్రబాబు ఈ రాష్ట్ర ప్రజల్ని నమ్మించి ఏమేమి గోవిందా గోవింద చేశాడో చూద్దామా? ఒకసారి గుర్తుకు తెచ్చుకుందామా? సిద్ధమేనా? ఇది గుర్తుందా? అక్కా, అన్నా ఇది గుర్తుందా? (పాంప్లెట్ చూపిస్తూ) 2014లో ముఖ్యమైన హామీలంటూ ఇదే పెద్దమనిషి చంద్రబాబు నాయుడు గారు తాను స్వయానా సంతకం పెట్టి ఇప్పటి కూటమిలో ఉన్న ఈ ముగ్గురు వ్యక్తులతో వాళ్ల ఫొటోలు పెట్టి ఇదే చంద్రబాబు, ఇదే దత్తపుత్రుడు, ఇదే మోడీగారి ఫొటోతో తాను స్వయంగా సంతకం పెట్టి ప్రతి ఇంటికీ పంపించిన ఈ పాంప్లెట్ మీ అందరికీ గుర్తుందా? చంద్రబాబు సంతకం కనిపిస్తోందా?

## చంద్రబాబును నమ్మి ఓటేస్తే....

ఇది 2014 ఎన్నికలకు ముందు జాబు రావాలంటే బాబు రావాలన్నాడు. ఇంటికో ఉద్యోగం అన్నాడు. ఈ చంద్రబాబు వచ్చే దాకా.. ఎన్నికలు వచ్చేదాకా... ఎన్నికలు అయిపోయేదాకా ఈ చంద్రబాబు అన్న మాటలేమిటి? జాబు రావాలంటే బాబు రావాలి. ఒకవేళ జాబు ఇవ్వకపోతే ఏమన్నాడు. ఇంటింటికీ రూ.2వేల నిరుద్యోగభృతి అన్నాడా లేదా? మరి 5 ఏళ్లు, ప్రతి ఇంటికీ నెలనెలా రూ.2 వేలు అంటే 60 నెలల్లో రూ.1.20 లక్షలు ఏమైంది? నమ్మిన ఆ పిల్లలు, ఓటేసిన ఆ తల్లిదండ్రులూ ఏమైంది? చంద్రబాబును నమ్మి ఓటేశారు ఏమైంది? గోవిందా గోవింద.ముఖ్యమైన హామీలంటూ ఇంకా ముందుకు పోదామా ఆయన ఏం చెప్పాడో? రూ.87,612 కోట్లు రైతు రుణాల మాఫీ అని కూడా మొదటి సంతకంతోనే మాఫీ అన్నాడు. బ్యాంకుల్లో పెట్టిన బంగారాన్ని విడిపిస్తానన్నాడు.బ్యాంకుల్లో పెట్టిన బంగారం రావాలి అంటే బాబు రావాలి అన్నాడు. నా రైతన్నలు 2014లో ఈ మాటలు నమ్మి చంద్రబాబుకు ఓటు వేసి గెలిపించారు. ఏమైంది అక్కా తర్వాత. ఏమైందన్నా తర్వాత. గోవిందా గోవింద.ఇంకా ముందుకు పోదామా.. ముఖ్యమైన హామీలంటూ రూ.14,205 కోట్లు డ్వాక్రా సంఘాలకు సంబంధించిన రుణాలన్నీ మాఫీ చేస్తానన్నాడు ఇదే పెద్దమనిషి చంద్రబాబు. ఎన్నికలు అయ్యాయి. నా అక్కచెల్లెమ్మలు చంద్రబాబు నాయుడుని నమ్మారు. అప్పట్లో ఓటు వేశారు. ఓటు వేసిన తర్వాత ఏమైంది? గోవిందా గోవింద. అప్పటి దాకా ఇస్తున్న సున్నా వడ్డీ కూడా గోవిందా గోవింద. మళ్లీ ముందుకు పోదామా.. ఇంకా ముఖ్యమైన హామీలు. ఇదే చంద్రబాబు ముఖ్యమైన హామీలు గుర్తున్నాయా అన్నా. ఇంకా ఏం రాశాడో తెలుసా? ఆడబిడ్డ పుడితే మీ బ్యాంకు అకౌంట్లలో రూ.25 వేలు డిపాజిట్ చేస్తామన్నాడు ఎన్నికలకు ముందు. ఎన్నికలు అయ్యాయి. నా అక్కచెల్లెమ్మలు వాళ్ల కుటుంబాలన్నీ చంద్రబాబును నమ్మారు. ఓటు వేశారు. ఓటు వేసిన తర్వాత ఏమైంది? ఒక్క రూపాయి అయినా మీ బ్యాంకు అకౌంట్లలో వేశాడా? మరి ఏమైంది? అన్నా, తమ్ముడూ ఏమైంది? గోవిందా.. గోవింద.మహాలక్ష్మి పథకం కింద దేవతల పేరు పెట్టి కూడా మోసం చేసిన వ్యక్తి ఈ చంద్రబాబు ఇదే పెద్దమనిషి చంద్రబాబు నాయుడు గారు2014లో ముఖ్యమైన హామీలంటూ ఇచ్చిన ఇంకొక హామీ. ప్రతి పేదవాడికీ 3 సెంట్ల స్థలం. కట్టుకునేందుకు పక్కా ఇళ్లు అన్నాడు. నా అక్కచెల్లెమ్మలు, కుటుంబాలు ఈ మాట నమ్మారు. నమ్మి 2014 ఎన్నికల్లో ఇదే పెద్దమనిషి చంద్రబాబు నాయుడు గారికి ఓటు వేస్తే ఏమైందక్కా తర్వాత. ఏమైందన్నా తర్వాత. గోవిందా.. గోవింద.కనీసం ఏ పేదవాడికైనా ఒక్కటంటే ఒక్క సెంటు స్థలమైనాగానీ కట్టుకునేందుకు ఇంటికి ఇచ్చాడా? అని అడుగుతున్నాను. హైదరాబాద్ పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ఉండాల్సింది బాబు వచ్చాక ఏమైంది? ఓటుకు కోట్లు కేసులో అడ్డగోలుగా దొరికిపోయి మన ఉమ్మడి రాజధాని గోవిందా.. గోవింద. బాబును నమ్మి ఓటు వేసినందుకు ఢిల్లీతో రాజీపడి ప్రత్యేక హోదాను ఏం చేశాడు. దాన్నీ గోవిందా.. గోవింద. గోవిందా.. గోవింద. పైగా ప్రత్యేక హోదా ఏమైనా సంజీవినియా అని చెప్పి బరితెగించి కూడా మాట్లాడాడు ఈ పెద్దమనిషి. ప్రత్యేక ప్యాకేజీ గోవిందా. విభజన హామీలూ గోవిందా. సింగపూర్ కు మించిన రాజధాని అన్నాడు ఇదే పెద్దమనిషి చంద్రబాబు. పక్కనే అన్ని హంగులతో కనిపిస్తున్న వైజాగ్ ను వదిలేశాడు. సింగపూర్ కు మించి రాజధాని అన్న ఈ వ్యక్తి మన విశాఖపట్నం అన్ని హంగులతో కనిపిస్తున్నా వదిలేశాడు. పోనీ ఆ గ్రాఫిక్స్ రాజధాని ఏమైంది అంటే అదికూడా గోవిందా.. గోవింద.

## బాబును నమ్మితే కొండ చిలువ నోట్లో తలపెట్టినట్టే.

ప్రతి నగరంలోనూ హైటెక్ సిటీ అన్నాడు. మరి మీ చోడవరంలో ఏమైనా కనిపిస్తోందా అని అడుగుతున్నాను. అది కూడా గోవిందా.. గోవింద. అందరూ ఆలోచన చేయమని అడుగుతున్నాను. ప్రతి ఒక్కర్నీ ఆలోచన చేయమని అడుగుతున్నాను. మరి 2014లో ముఖ్యమైన హామీలంటూ మీ ప్రతి ఇంటికీ ఈయన సంతకం పెట్టి, వీళ్ల ముగ్గురి ఫొటోలతో ప్రతి ఇంటికీ పంపించిన చంద్రబాబు ఇందులో చెప్పినవి ఒక్కటంటే ఒక్క హామీ అయినా నెరవేర్చాడా? మరి ఈ పెద్దమనిషిని నమ్మవచ్చా అని అడుగుతున్నాను. నమ్మవచ్చా అన్నా, తమ్ముడూ, అమ్మా.. నమ్మవచ్చా?

సూపర్ సిక్స్ అంటున్నాడు నమ్మవచ్చా? సూపర్ సెవెన్ అంటున్నాడు నమ్మవచ్చా? ఇంటింటికీ కేజీ బంగారం అంటున్నాడు, బెంజ్ కారు అంటున్నాడు నమ్మవచ్చా? నమ్మితే ఏమవుతుంది? కొండచిలువ నోట్లో తలకాయ పెట్టినట్టే అన్నది ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోండి.

## బాబు అధికారంలోకి వస్తే పథకాలు గోవిందా.. వర్షాలు గోవిందా...

బాబు అధికారంలోకి వస్తే వర్షాలు గోవిందా. బాబు కుర్చీ ఎక్కితే రిజర్వాయర్లలో నీళ్లు గోవిందా. బాబు మాటలు నమ్మితే అంతే గోవిందా.. గోవింద. అందరూ ఆలోచన చేయమని కోరుతున్నాను. మీ అందరితో ఆలోచించండి అని మరొక్కమారు కోరుతున్నాను. మరో ముఖ్యమైన విషయం మీ అందరి దృష్టికీ తీసుకొస్తున్నాను. చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పరిపాలన చేశానంటాడు. ఆయన 3 సార్లు సీఎంగా చేశాను అని కూడా చెబుతాడు. మరి ఈ పెద్దమనిషి చంద్రబాబు పేరు చెబితే ఏ పేదవాడికైనా కూడా ఆయన చేసిన మంచి ఒక్కటంటే ఒక్కటైనా గుర్తుకు వస్తుందా? అని అడుగుతున్నాను. ఆయన చేసిన స్కీము ఒక్కటంటే ఒక్కటైనా గుర్తుకు వస్తుందా? అని అడుగుతున్నాను.

## దోచుకుని.. పంచుకునే దుష్ట చతుష్టయం.

మరి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన ఈ వ్యక్తి, ఏ పేదవాడికీ ఏ మంచీ చేయని ఈ వ్యక్తి. తన హయాంలో తాను చేసిందేమిటి అంటే జన్మభూమి కమిటీలతో మొదలు పెడితే చంద్రబాబుకు ఇంత, దత్తపుత్రుడికి ఇంత, ఓ రామోజీ ఈనాడుకు ఇంత, ఆంధ్రజ్యోతికి, టీవీ5కి ఇంత అని వీళ్లంతా కలిసి రాష్ట్రాన్ని దోచుకోవడం, దోచుకున్నది పంచుకోవడం.. ఇదీ చంద్రబాబు గారు తన 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా 3 సార్లు సీఎంగా ఉంటూ తాను చేసిన పని ఇదీ. ప్రతి ఒక్కర్నీ ఆలోచన చేయమని అడుగుతున్నా. చంద్రబాబు దగ్గర అలా దోచుకున్న సొమ్ము చాలా ఉంది. అక్కా, అన్నా, తమ్ముడూ నేను చెప్పేది బాగా వినండి.

## చంద్రబాబు దోచుకున్న డబ్బు ఇస్తే వద్దనొద్దు..

మీ బిడ్డ ఈరోజు బటన్ నొక్కితే రూ.2.70 లక్షల కోట్లు, నా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి ఎలాంటి లంచాలు, వివక్ష లేకుండా నేరుగా వెళ్లిపోతోంది. కానీ ఇదే పెద్దమనిషి చంద్రబాబు నాయుడుగారి హయాంలో ఆయన చేసిందేమిటి అంటే అక్కచెల్లెమ్మల కుటుంబాలకు డబ్బు ఇవ్వలేదు. ఆ డబ్బంతా ఆయన దోచుకుని పంచుకున్నారు. ఆ దోచుకుని పంచుకున్న డబ్బుల్లో చాలా డబ్బులు చంద్రబాబు దగ్గర ఉన్నాయి. కాబట్టి ఈసారి ఎన్నికలు వచ్చే సరికే ఏం చేస్తాడు? ఆ డబ్బులోంచి మీలో ప్రతి ఒక్కరికీ ఓటుకు రూ.2వేలు అంటాడు. ఓటుకు రూ.3 వేలు అంటాడు. కొన్ని కొన్ని చోట్ల ఓటుకు రూ.4 వేలు, రూ.5 వేలు అంటాడు. ఇక్కడే మీ అందరికీ చెబుతున్నాను. చంద్రబాబు డబ్బు ఇస్తే వద్దు అనొద్దండి. డబ్బు తీసుకోండి. ఎందుకంటే ఆ డబ్బు మనదే. మనల్ని దోచేసిన డబ్బే అదంతా. కాబట్టి వద్దు అనకండి. ఆ డబ్బు తీసుకోండి. కానీ తీసుకున్న తర్వాత ఓటు వేసే ముందు మాత్రం ప్రతి ఒక్కరూ ఆలోచన చేయండి.ఎవరి వల్ల మనకు మంచి జరిగింది అన్నది ప్రతి ఒక్కరూ కూడా ఆలోచన చేయండి. ఎవరు అధికారంలో ఉంటే మనకు మంచి జరుగుతుంది? కొనసాగుతుంది అన్నది ప్రతి ఒక్కరూ ఆలోచన చేయమని కోరుతున్నాను. మీ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరూ కూర్చొని, ఆలోచన చేసి నిర్ణయం తీసుకుని ఆ తర్వతనే ఓటు వేయండి అని కోరుతున్నాను. మీ జగన్ అధికారంలో ఉంటేనే మళ్లీ ఓ పెంచిన అమ్మ ఒడి, మళ్లీ ఓ చేయూత, మళ్లీ ఓ సున్నా వడ్డీ, మళ్లీ ఇళ్ల స్థలాలు, మళ్లీ ఇల్లు కట్టించే కార్యక్రమం. మీ జగన్ అధికారంలో ఉంటేనే ఓ కాపు నేస్తం, ఓ ఈబీసీ నేస్తం, మళ్లీ ఓ వాహనమిత్ర, మళ్లీ ఓ నేతన్న నేస్తం, మళ్లీ ఓ మత్స్యకార భరోసా, మళ్లీ ఓ తోడు, చేదోడు, లా నేస్తం.. ఈ పథకాలన్నీ రావాలి అంటే మళ్లీ మీ జగన్ అధికారంలో ఉంటేనే పూర్తి ఫీజులతో విద్యాదీవెన, వసతి దీవెన, నా అక్కచెల్లెమ్మలకు మంచి జరిగిస్తూ ఓ కల్యాణమస్తు, షాదీ తోఫా, రైతన్నలకు మంచి జరుగుతుంది. రైతన్నలకు సున్నా వడ్డీకే పంట రుణాలు, ఉచిత పంటల బీమా, ఏ సీజన్ లో నష్టం జరిగితే ఆ సీజన్ ముగిసేలోగానే పంట నష్టపరిహారం చెల్లించే ఇన్ పుట్ సబ్సిడీ, రైతన్నలకు పెంచిన పెట్టుబడి సాయంగా రైతు భరోసా. చెయ్యి పట్టుకుని నడిపిస్తున్న ఆర్బీకే వ్యవస్థలు. ఇవన్నీ జరగాలంటే, కొనసాగాలంటే మళ్లీ మీ జగన్ అధికారంలో ఉంటేనే జరుగుతాయి. మీ జగన్ అధికారంలో ఉంటేనే ఒక విస్తరించిన ఆరోగ్యశ్రీ, ఓ ఆరోగ్య ఆసరా, గ్రామంలోనే విలేజ్ క్లినిక్, గ్రామానికే ఫ్యామిలీ డాక్టర్, ఇంటింటికీ ఆరోగ్య సురక్ష.. ఇవన్నీ కూడా మీ జగన్ అధికారంలో ఉంటేనే జరుగుతాయన్నది ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోమని అడుగుతున్నాను. మీ జగన్ అధికారంలో ఉంటేనే ఇంటికే వచ్చే రూ.3 వేల పెన్షన్, మళ్లీ పెంచనున్న పెన్షన్, ఇంటి ముంగిటకే రేషన్, పౌర సేవలన్నీ, పథకాలన్నీ ఇంటికే వచ్చే కార్యక్రమం మళ్లీ మీ జగన్ ముఖ్యమంత్రి అయితేనే అన్నది ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను. ఇవన్నీ కూడా గతంలో ఎప్పుడూ జరగని విధంగా నేను చెప్పిన ప్రతి స్కీమూ, పథకం కూడా గతంలో ఎప్పుడూ జరగని విధంగా జరుగుతున్నాయి. ఏ నెలలో ఏ పథకం మీకు వస్తుందన్నది కూడా సంవత్సరం ముందే క్యాలెండర్ ఇచ్చి మరీ ఆ నెల తప్పకుండా ఆ పథకాలన్నీ మీ ఇంటికే, మీ చేతికే, మీ బిడ్డ బటన్ నొక్కడం, నా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి డబ్బులు వెళ్తున్నాయి. ఏకంగా రూ.2.70 లక్షల కోట్లు ఎక్కడా లంచాలు, వివక్ష లేకుండా నా అక్కచెల్లెమ్మల ఇంటికే ఈరోజు ఈ పథకాలన్నీ వస్తున్నాయంటే ఆలోచన చేయమని అడుగుతున్నాను. గతానికి భిన్నంగా జరుగుతున్న ఈ పాలనను ప్రతి ఒక్కరూ గమనించమని కోరుతున్నాను. మరి మీరంతా కూడా సిద్ధమేనా? అని అడుగుతున్నాను.

## పేదవాడి భవిష్యత్తు మారాలంటే ఫ్యాను గుర్తుపై ఓట్లేసి గెలిపించండి

వాలంటీర్లు మళ్లీ మీ ఇంటికే రావాలన్నా, పేదవాడి భవిష్యత్తు మారాలన్నా, పథకాలన్నీ కొనసాగాలన్నా, అవి ఇంటికే రావాలన్నా, లంచాలు, వివక్ష లేని పాలన జరగాలన్నా, మన పిల్లలు, మన బడులు బాగుపడాలన్నా, మనవ్యవసాయం, మన హాస్పిటల్లు మెరుగుపడాలన్నా.. ఇవన్నీ జరగాలంటే రెండు బటన్లు ఫ్యాను మీద నొక్కాలి.

175కు 175 అసెంబ్లీ స్థానాలు, 25 ఎంపీ స్థానాలకు 25 ఎంపీ స్థానాలు తగ్గేందుకు వీలే లేదు. సిద్ధమేనా?..

## చోడవరంలో మార్పు చూడండి

ఈరోజు ఇదే చోడవరంలో కూడా మీకు మార్పు కనిపిస్తుంది. ఈ చోడవరం షుగర్ ఫ్యాక్టరీ గతంలో చంద్రబాబు హయాంలో ఎలా ఉండేది? ఇప్పుడు మీ బిడ్డ వచ్చిన తర్వాత మార్పులేమిటో మీరంతా చూస్తున్నారు కదా. మంచి చేస్తున్న మీ ప్రభుత్వానికి తోడుగా, అండగా ఉంటూ ఫ్యాను గుర్తు మీద రెండు ఓట్లు వేయమని చెప్పి మీ అందరినీ కోరుతున్నాను. మన గుర్తు ఫ్యాను.. అక్కా మన గుర్తు, అవ్వా మనగుర్తు అవ్వా ఇది. ఇక్కడ అవ్వా బ్లూ చీర కట్టుకున్నఅవ్వా ఫ్యాను. అక్కా మన గుర్తు ఫ్యాను, అవ్వా మన గుర్తు ఫ్యాను. అక్కడున్న అన్నలూ మన గుర్తు ఫ్యాను. తమ్ముళ్లూ మన గుర్తు ఫ్యాను. మంచి చేసిన ఈ ఫ్యాను ఎక్కడుండాలి? ఇంట్లో ఉండాలి. చెడు చేసిన సైకిల్ ఎక్కడుండాలి? ఇంటి బయట ఉండాలి. తాగేసిన టీ గ్లాస్ ఎక్కడుండాలి? సింక్ లో ఉండాలి. అందరూ కూడా గుర్తుపెట్టుకోమని కోరుతూ, ఫ్యాను గుర్తుపై కచ్చితంగా రెండు ఓట్లు వేయాలని కోరుతూ మీ బిడ్డ సెలవు తీసుకుంటున్నాడు. అక్కా మన గుర్తు ఫ్యాను అక్కా, అక్కడ బిల్డింగ్ ల మీద ఉన్న అక్కలూ మన గుర్తు ఫ్యానక్కా. అన్నా ఫ్యాను అన్నా. ఫ్యాను అమ్మా అని తెలియజేస్తూ సీఎం వైయస్.జగన్ తన ప్రసంగాన్ని ముగించారు.

## స్థానికులకు మంగళవారం దర్శన అవకాశాన్ని పునరుద్ధరిస్తా

**- ఆరణి శ్రీనివాసులు**

**తిరుమల** కొడుకును ఎన్నికల్లో గెలిపించుకునేందుకు తిరుపతి అభివృద్ధి పేరుతో టిటిడి నిధులను ఛైర్మన్ గా కరుణాకర్ రెడ్డి దారిమళ్ళించాడని తెలుగుదేశం...బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. దర్శనాల పేరుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు భక్తులను దోచుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దర్శన భాగ్యం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తిరుమలలోని బాలాజీ నగర్ లో ఇంటింటి ప్రచారాన్ని జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు నిర్వహించారు. స్థానికులు ఆరణి శ్రీనివాసులకు అడుగడుగునా హారతులు పట్టి ఆయనను ఆశ్వీరదించారు. తెలుగుదేశం..జనసేన, బిజేపి నాయకలు వెంట రాగా ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తిరుమలను అప్రదిష్టపాలు చేశారని అన్నారు. నిబంధలనకు విరుద్ధంగా టిటిడి నిధులను తిరుపతి అభివృద్ధి పేరుతో ఛైర్మన్ గా ఉన్న కరుణాకర్ రెడ్డి నిధులు మళ్లించారని ఆయన ఆరోపించారు. కమిషన్ డబ్బు...దొంగ ఓట్లతో గెలవాలని కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డీలు చూస్తున్నారని ఆయన విమర్శించారు. ఐదేళ్ళుగా టిటిడి ఎక్స్ అఫిసియో మెంబర్ గా ...ఛైర్మన్ గా ఉంటూ స్థానికులకు దర్శన భాగ్యం కల్పించడంలో కరుణాకర్ రెడ్డి విఫలమైయ్యారని ఆయన ఆరోపించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కాగానే తిరుపతి, తిరుమలవాసులకు ప్రతి మంగళవారం దర్శనాన్ని పునరుద్ధరిస్తామని ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నర్శింహ యాదవ్, మందలపు మోహన్ రావు, జేబి శ్రీనివాసు, కోడూరు బాలసుబ్రమణ్యం, వూకా విజయ్ కుమార్, శ్రీధర్ వర్మ, కందాటి సురేష్, చినబాబు తిరుమల టిడిపి అధ్యక్షుడు రాజు యాదవ్, సెక్రటరీ శివ షణ్ముగం, రాజు, దేవ, ఆనంద్, ట్యాక్సీ యూనియన్ వైస్ ప్రెస్ డెంట్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో శృతి మించిన రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారం

**తిరుపతి** తిరుపతిలో ఎన్నికల ప్రచారం హద్దులు దాటుతోంది. వైసీపీ... జనసేన మధ్యన రెండు రోజులు గా ఒకరిపై ఒకరు భౌతిక దాడులకు దిగారు. జనసేన అభ్యర్థి అరణి శ్రీనివాసులు పై తిరుపతి ఎమ్మెల్యే భూమన్ కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. చిత్తూరు రౌడీ రాజ్యాన్ని పవిత్రమైన తిరుపతికి తీసుకురాకండి.తిరుపతి పవిత్రమైన పుణ్యక్షేత్రం.. ఇక్కడి ప్రజలు ప్రశాంతతను కోరుకుంటారు గత రెండు రోజులుగా తిరుపతిలో చిత్తూరు నుంచి వచ్చిన అల్లరి మూకలతో ప్రజలు భయపడుతున్నారు. జనసేన అభ్యర్థి అరణి శ్రీనివాసులు చిత్తూరు రౌడీయిజాన్ని తిరుపతిలో చూపించాలనుకుంటున్నారని భూమన అన్నారు.

## నెల్లూరు విజయమహల్ గేట్ వద్ద అగ్ని ప్రమాదం..

**నెల్లూరు** విజయమహల్ గేట్ దగ్గర అగ్ని ప్రమాదం జరిగింది. శాంతి స్వీట్స్ ఎదురుగా ఉన్న ఫర్నిచర్ మరియు స్వీట్ షాప్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ప్రమాదం జరిగింది. దట్టమైన పొగతో మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు గురైయారు. అగ్నిమాపక శాఖ హుటాహుటిన స్పందించి మంటలను అదుపులోకి తెచ్చింది.

## ప్రచారంలో దూసుకుపోతున్న తెలుగుదేశం..

**- వైసిపిని వీడి భారీగా తెలుగుదేశం పార్టీలో చేరికలు**

**ముమ్మిడివరం** ముమ్మిడివరం మండలం కమిని పంచాయితీ పరిధిలోని సలాదివారి పాలెం, పొట్టితిప్ప గ్రామాలలో కూటమి అభ్యర్థి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు) ఆద్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. బుచ్చిబాబుకు ప్రజలు అడుగడుగనా ఘనస్వాగతం పలికారు. మహిళల ఆయనపై పూలవర్షం కురిపించి, మంగళ హారతులతో నీరాజనం పలికారు.ఈ సందర్భంగా సలాది వెంకట స్వామి, చిన్నం మురళి నాయకత్వంలో తాడి నరసింహారావు, తాడి జానికీరామ్ ఆధ్వర్యంలో బుచి బాబు, గుద్దటి జమి, గోదశి పుండేరీష్ సమక్షంలో సలాదివారిపాలెం, పొట్టితిప్ప గ్రామాలకు చెందిన సుమారు వంద కుటుంబాలు వైసీపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు...

## ఏకంగా 6 ఉద్యోగాలకు ఎంపికైన సంజయ్

**- సంజయ్‌ను పలువురు అభినందనలు**

**జగిత్యాలు:** జిల్లాకు చెందిన సరస్వతి పుత్రుడు 6 ఉద్యోగాలకు ఎంపికయ్యారు.జగిత్యాల జిల్లా బిరుపూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన బెత్తెపు సంజయ్ చిన్నప్పటినుండి విద్యపై మక్కువ పెంచుకుని ఉన్నత చదువులపై దృష్టి పెడుతూనే అందివచ్చిన అవకాశాలను వధులుకోకుండా రాత్రింభవళ్ళు కష్టపడి చదివాడు.పేద కుటంబంలో లక్ష్మీ, మల్లయ్య పుత్రునిగా సంజయ్ జన్మించి ఇటీవల కష్టపడి చదివి 6 ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యాడు.రైల్వే, ఆబ్కారీ శాఖ, టి ఎస్ పి ఎస్ సి, టౌన్ ప్లానింగ్, అసిస్టెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ తదితర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు సాధించి అందరి ప్రశంసలు అందుకున్నారు. సంజయ్ ను ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, జగిత్యాల సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పెండెం మహేందర్, పొన్నం లావణ్య, తదితరులు అభినందించారు.

## మేడే ఉత్సావాలను విజయవంతం చేయండి

**- కార్మిక చట్టాలను అమలు చేయాలి**

**- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్**



**జగిత్యాల :** జిల్లా లోని పెగడపల్లి మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 138 వ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని ఇరుగురాల భూమేశ్వర్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు.. ఈ సందర్భంగా భూమేశ్వర్ మాట్లాడుతూ 4 లేబరు కోడ్ లు రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు .అలాగే గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.

ఆటో ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలి భవన నిర్మాణ కార్మికుల ప్రమాద మరణానికి 10 లక్షలు 5,000 పెన్షన్ చెల్లించాలి. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయలు వేతనం చెల్లించాలని బీడీ కార్మికులకు కనీస కూలి రేటు పెంచి నెలకు 3000 పెన్షన్ చెల్లించాలి...ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్, ఏఐటీయూసీ మండల కన్వీనర్ రాచర్ల సురేష్, మండల్ నాయకులు ఉప్పులంచ రాము, విలాసాగరం రమేష్, ఆటో యూనియన్ నాయకులు మల్లారపు అంజయ్య, తోడేటి సంజీవ్, భవన నిర్మాణ ఽ పంచాయతీ కార్మికులు అడ్లూరి రాజయ్య, మ్యాక చంద్రయ్య, బొమ్మన శంకరయ్య, కొత్తూరి లచ్చయ్య, బొమ్మన నర్సయ్య అడ్లూరి అంజయ్య,

ప్రజాప్రశ్న
హైదరాబాద్, మంగళవారం 30, ఏప్రిల్ 2024

### టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ

## విజయానికై ఇంటింటి ప్రచారం

**శిరివెళ్ల** టిడిపి జనసేన ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా అఖిలప్రియ విజయానికై ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి భూమా అఖిలప్రియ గారి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. వైసీపీ పాలనలో అధిక ధరలు రాజ్యమేలుతూ పేద మధ్యతరగతి ప్రజలకు నిత్యవసర సరుకులు భారంగా మారాయని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న, అధిక ధరలు సామాన్యులకు అందుబాటులోకి రావాలన్నా, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లభించాలన్న, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా అఖిలప్రియ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మహిళలకు ఉచితంగా మూడు వంటగ్యాస్ సిలిండర్లు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం బాలికలకు ఉచిత విద్యా వసతి రుణం, ఆడబిడ్డ నిది తల్లికి వందనం, మహిళా శక్తి కలలకు రెక్కలు, తదితర పథకాలను వివరించారు. తెలుగుదేశం పార్టీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించిన తెలుగు దేశం జనసేన పార్టీ నాయకులకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డును గంజాయితో పోలిస్తే..

### – పుణ్యక్షేత్రంలో పుట్టగతులుండవు – వైసీపీ మహిళల విమర్శ

**తిరుమల** ప్రపంచవ్యాప్తంగా అతి పవిత్రంగా కంటికి అద్దుకుని తీసుకునే .. తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డును గంజాయితో పోల్చడం , ఉమ్మడి పార్టీల నాయకులకు తగదని .. వైకాపా మహిళా నేత రుద్రరాజు శ్రీదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో సోమవారం మీడియా ముందు కార్పొరేటర్ దూదికుమారి కాపునాడు మహిళా అధ్యక్షురాలు గల్లా కవిత , కోశాధికారి ఉష , శైలు , రాధా , కుమారి తదితరులతో కలిసి శ్రీదేవి మాట్లాడుతూ .. మత్తు పదార్థాల వినియోగంపై యువతను మార్చడానికి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి నిర్మానుషమైన , మారుమూల ప్రాంతాలలో , ముళ్ళ పొదల్లో తిరిగి మత్తుకు బానిసలయిన వారిని పోలీసులకు పట్టించి .. వారిలో మార్పు తీసుకొచ్చి , యువత జీవితాలను కాపాడారని కొనియాడారు. అలాగే కరోనా కాలంలో కరోనాతో చనిపోయిన అనాధ శవాలకు సైతం దహన క్రియలు చేయించిన ఘనత భూమనదన్నారు. నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగినా వెంటనే వాటిపై స్పందించి కరోనా నుంచి కరుణామయుడు లా కరుణాకర్ రెడ్డి కాపాడారన్నారు. కరోనాకాలంలో ఈ మూడు పార్టీలు ఎందుకు ప్రజా సేవ కు ముందుకు రాలేదని ప్రశ్నించారు. ఈ సేవలతో నాలుగు సార్లు ఎమ్మెల్యే భూమనకు కరోనా వచ్చిందని.. దాన్ని సైతం లెక్కచేయక తిరిగి ప్రజల మధ్య తిరుగుతూ జనాన్ని భూమన అప్రమత్తం చేశారన్నారు. నిజంగా ఉమ్మడి పార్టీలకు యువతను కాపాడాలనుకుంటే .. గంజాయి అమ్మక ప్రదేశాలను , మాకు చూపిస్తే దానిపై అందరం కలసి చర్యలు తీసుకుంటాం , అంతేగాని నోరు ఉంది కదా అని తప్పుడు సమాచారాన్ని మీడియా ముందు వ్యాఖ్యానించడం మంచిది కాదని హెచ్చరించారు. ఓటమి భయం కూటమికి పట్టుకొని.. ఇలా లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. టిడిపి చైర్మన్ దర్శనాలను అమ్ముకుంటున్నారని .. తప్పుడు విమర్శలు చేయడం మంచిది కాదన్నారు. వైకాపా కార్యకర్తలు వెళ్లి దర్శన లెటర్లు ఇమ్మన్నా కూడా దానిని కరుణన్న తిరస్కరిస్తూ.. ఇతర రాష్ట్రాల నుంచి నడుచుకుంటూ తిరుమలకు వచ్చే భక్తుల తో పోల్చుకుంటే.. అతి తక్కువ సమయంలో వెళ్లి శ్రీవారి దర్శనం చేసుకోవడం మనకు సులువని.. అందరిలాగే మీరు దర్శనం చేసుకోవడం మంచిదని .. భూమన తమకు సర్ది చెప్పడం లోనే .. కరుణాన్న నిజాయితీని చూడవచ్చని కొనియాడారు.

### టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ

## విజయానికై ఇంటింటి ప్రచారం

**శిరివెళ్ల** టిడిపి జనసేన ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా అఖిలప్రియ విజయానికై ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి భూమా అఖిలప్రియ గారి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. వైసీపీ పాలనలో అధిక ధరలు రాజ్యమేలుతూ పేద మధ్యతరగతి ప్రజలకు నిత్యవసర సరుకులు భారంగా మారాయని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న, అధిక ధరలు సామాన్యులకు అందుబాటులోకి రావాలన్నా, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లభించాలన్న, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా అఖిలప్రియ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మహిళలకు ఉచితంగా మూడు వంటగ్యాస్ సిలిండర్లు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం బాలికలకు ఉచిత విద్యా వసతి రుణం, ఆడబిడ్డ నిది తల్లికి వందనం, మహిళా శక్తి కలలకు రెక్కలు, తదితర పథకాలను వివరించారు. తెలుగుదేశం పార్టీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించిన తెలుగు దేశం జనసేన పార్టీ నాయకులకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనఖీ చేయాలి



**జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్ 29** ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించాలని వరంగల్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా తెలిపారు. సోమవారం రాత్రి భూపాలపల్లి నియోజక వర్గ పరిధిలోని టేకుమట్ల మండలంలోని గరిమెల్లపల్లి, రేగొండ మండల పరిధిలోని చెన్నాపూర్ లలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్లు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. సరైన ఆధారాలు లేకుండా ఉన్న నగదును స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. అనుమానాస్పద వాహనాల పట్ల వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. 24 గంటల నిరాటంకంగా చెక్ పోస్టు ల్లో పటిష్ఠ నిఘా ఉండాలని ఆయన పేర్కొన్నారు. పట్టుకున్న నగదు సీజర్ కమిటీ విచారణ చేపట్టి సక్రమంగా ఉన్నట్లయితే విడుదల చేయాలని తెలిపారు. ఎన్నికలు దగ్గర పడుతున్నందున అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. వాహన తనిఖీ విడియో గ్రఫీ చేయాలన్నారు.

### మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో

## ఒకరికి 4 రోజుల జైలు శిక్ష

### – వివరాలు వెల్లడించిన జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ రామచంద్రం

**జగిత్యాల :** మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 4 రోజుల జైలు శిక్ష విధించినట్లు జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ సోమవారం నాడు విలేకరులకు వెల్లడించారు. ఇస్రాజ్ పల్లె కి చెందిన తుమ్మ మధుకర్ మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడపడంతో ట్రాఫిక్ ఎస్.ఐ రామచంద్రం కేసు నమోదు చేసి సంబంధిత కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి నాలుగు రోజుల జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు. మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఒకరి అజాగ్రత్త చర్య వల అవతలి వారి ప్రాణాలు పోవటానికి కూడా భాద్యులు అవుతున్నారన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్ఐ రామచంద్రం సూచించారు.

## కేసీఆర్ ఖచ్చితంగా జైలుకు పోతాడు

**మునుగోడు** మద్యం కుంభకోణంలో కవిత జైలుకెళ్ళిందని రానున్న రోజుల్లో కాలేశ్వరం అవినీతి పై ధరణి కుంభకోణం పై కేసీఆర్ కేటీఆర్ కచ్చితంగా జైల్లోకి వెళ్తారని, కెసిఆర్ అనాలోచనల వల్లనే ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రం గా మిగిల్చారు అని ఎంఎల్ఏ రాజగోపాల్ రెడ్డి అన్నారు మునుగోడు నియోజకవర్గం లో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ముఖ్యనేతల భారీ చేరికలు, చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్లు ఆరుగురు నారాయణపురం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బిఆర్ఎస్ ముఖ్య నేతలు,సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో కి చేరికలు జరిగాయి ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ శాఖను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్ చేశారు.. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో మరియు సాధారణ ఎన్నికల్లో కూడా ఫోన్ ట్యాపింగ్ చేశారు దీనికి బాధ్యులైన వారు కచ్చితంగా శిక్ష అనుభవిస్తారు... ప్రజల్లో ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంది నాలుగు నెలల క్రితం రాష్ట్రంలో ఎలాగైతే అధికారం ఇచ్చారు పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కచ్చితంగా 14 ఎంపీ సీట్లు గెల్చుకొని తీరుతామని భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు

## బీబీ పాటిల్ వాహనంలో నగదు స్వాధీనం

**మెదక్** జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కాన్వాయ్ వాహనంలో నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. టెక్మాల్ (మం) బొడ్మాట్ పల్లి పోలీస్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేసారు. బీబీ పాటిల్ కాన్వాయ్ వాహనంలో 1 లక్ష 60 వేల నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు, నగదు అమౌంట్ ను సీజ్ చేసారు.

# గోవా మద్యం స్వాధీనం

**గన్నవరం** గన్నవరం మాజీ సర్పంచ్ గూడపాటి తులసిమోహన్ కుటుంబానికి చెందిన మామిడి తోటలో భారీగా గోవా మద్యం నిల్వ బయటపడింది. ఎన్నికల్లో పంపిణీ చేసేందుకు గోవా నుండి దిగుమతి చేసుకున్నట్లు అనుమానిస్తున్నారు. మాజీ సర్పంచ్ తులసిమోహన్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ప్రధాన అనుచరుడుగా వ్యవహరిస్తున్నాడు. విషయం తెలుసుకున్న టీడీపీ నేతలు మామిడి తోటవద్దకు చేరుకున్న చేరుకున్నారు. ఎక్సైజ్ అధికారి ఆవులయ్య మాట్లాడుతూ గూడపాటి దుర్గాప్రసాద్ అనే వ్యక్తి మామిడి తోటలో భారీగా గోవా మద్యం నిల్వ ఉంచినట్లు సమాచారం. అందింది. స్థానిక పోలీసులతో కలిసి తనిఖీలు నిర్వహించాం. 58,080 క్వాటర్ బాటిళ్లు సీజ్ చేయడం జరిగిందని అన్నారు.

### కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏ ముఖం పెట్టుకొని

## ఓట్లు అడుగుతున్నారు.



**మల్కాజ్ గిరి ఏప్రిల్ 29** చెంగిచెర్ల, శివ దుర్గ కాలనీలో బ్రేక్ఫాస్ట్ మీటింగ్లో పాల్గొన్న ఈటల రాజేందర్ మాట్లాడుతూ గత ఎంపీ రేవంత్ రెడ్డిని ఐదేళ్ల క్రితం ప్రశ్నించే గొంతు అని ప్రజలు భావించి పార్టీ బలహీనంగా ఉన్నా ఓట్లు వేసి, గెలిపించారు. కానీ ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను చూడడానికి గానీ, సమస్యలు తెలుసుకోవడానికి ఆయన ఒక్కసారి కూడా రాలేదు. ఇప్పుడు ఆయన ఏకంగా తెలంగాణకు ముఖ్యమంత్రి అయ్యాడు. కానీ ప్రభుత్వం ఏర్పాటయ్యి నాలుగు నెలలైనా ఇచ్చిన ఏ హామీలను నెరవేర్చలేదు. కాంగ్రెస్ పార్టీ ఏ ముఖం పెట్టుకుని మళ్లీ ఓట్లు అడగడానికి వస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో బీఆర్ఎస్ పార్టీకి, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే చెత్త బుట్టలు వేసినట్టే అన్నారు. తెలంగాణలోని ఉద్యోగ అవకాశాలు, ఐటీ అభివృద్ధి, రోడ్లు, కార్యాలయాలు రావాలంటే బీజేపీ పార్టీ వల్లనే సాధ్యం అని దేశంలో మళ్ళీ వచ్చేది బిజెపి ప్రభుత్వం అన్నారు. నేను నేరుగా ప్రధాని మోదీ వద్దకు వెళ్లి ఈ ప్రాంతంలోని సమస్యల పై నేరుగా చర్చించగలను. మీరందరూ విజ్ఞులు, బాగా ఆలోచించి మీ ఓటును కమలం పువ్వు గుర్తుపై వేసి గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో విద్య సాగర్, అమరేంద్ర రెడ్డి, కప్పరా ప్రసాద్, సుదర్శన్ రెడ్డి, గౌనె శ్రీనివాస్, మహేష్, పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పెద్దపెల్లి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా

# మోటం రవీందర్

**పెద్దపల్లి** పెద్దపెల్లి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా మోటం రవీందర్ బరిలో ఉన్నట్లు తెలిపారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో జిల్లా ఉపాధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ స్టేట్ కన్వీనర్ గా, ఆల్ ఇండియా బేడ బుడగ జంగం వెల్ఫేర్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడిగా తవంతు సేవ చేస్తూ వస్తున్నానని తెలిపారు. అలాగే రాష్ట్రంలో మాల మాదిగల తర్వాత అత్యంత జనాభా 20 లక్షలుగా ఉన్నామని, తమ కులాన్ని తాము చేసిన పార్టీ సేవలను గుర్తించమని ఎన్నోసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనరసింహ, ఉత్తంకుమార్ రెడ్డిలను కలిసి సమస్యలు తెలిపి వినతి పత్రాలు సమర్పించామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి తమ కులానికి ప్రత్యేక కార్పొరేషన్ అలాగే నామినేటెడ్ పదవులు ఇస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కానీ ఇంతవరకు అవి కార్యరూపం దాల్చలేదని తమకు ఎంపీ టికెట్, ఎమ్మెల్సీ, నామినేటెడ్ కార్పొరేషన్ పదవులు గాని ప్రకటించలేదని, కాగా జాతీయ రాష్ట్ర కుల సంఘం నిర్ణయం మేరకు పెద్దపెల్లి ఎంపీగా తాను నిలుచున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీలను కలుపుకొని తమ సత్తా ఏంటో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో చూపిస్తామని అన్నారు. మన సమస్యల పరిష్కారానికై మీ పెద్ద కొడుకుగా పెద్దపెల్లి ఎంపీగా నన్ను ఆశీర్వదించాలని ఆయన కోరారు.

## కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలి

### – అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**జయశంకర్ భూపాలపల్లి :** కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఓ పి ఎం ఎస్ ప్రకారం తక్షణమే కేటాయించిన మిల్లలకు రవాణా చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లను ఆదేశించారు. సోమవారం కొత్తపకల్లి, చిట్యాల కొనుగొలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను తెచ్చునపుడు నిబంధనల ప్రకారం నాణ్యత పాటించాలని అన్నారు. అకాల వర్షాలు సంబవించే అవకాశం ఉన్నందున ధాన్యం తడవ కుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని సూచించారు. అనంతరం కైలాపూర్ రైస్ మిల్లును, సీఎంఆర్ డెలివరీని ఆకస్మిక తనిఖీ చేశారు. ధాన్యం దిగుమతిలో జాప్యం జరుగకుండా ఎక్కువ మంది హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని మిల్లర్లును ఆదేశించారు. సి ఎం ఆర్ మిల్లింగ్ ప్రక్రియ గురించి అడిగి తెలుసుకుని నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.

## ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ హాండ్ బాల్ పోటీలకు ఏస్ కె ఎన్ ఆర్ విద్యార్థి



**జగిత్యాల :** ఈ నెల 23 న హాండ్ బాల్ ఇంటర్ కాలేజి సెలక్షన్స్ కరీంనగర్ మహిళా డిగ్రీ కళాశాల జరిగాయి. ఈ సెలక్షలలో జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన బిఏ రెండవ సంవత్సర విద్యార్థి చింత మధు శాతవాహన యూనివర్సిటీ తరపున ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటి కీ హండ బాల్ గేమ్ కి సెలక్షన్ అయ్యారు. ఈ పోటీలు తేది మే 2 నుండి మే 12 వరకు మహత్మ గాంధీ యూనివర్శిటి కేరళ రాష్ట్రం లోని కొట్టాయంలో జరుగుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాలలో సోమవారం మధు కు మెమొంటోను అందేసి శు భాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరిగెల అశోక్, వైస్ ప్రిన్సిపాల్ కరుణాకర్, కళాశాల ఫిజికల్ డైరక్టర్ తో పాటు ఎలిజబెత్ రాణి అధ్యాపకులు అభినందించిన వారిలో ఉన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరిన శాసన మండలి

## చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు

**హైదరాబాద్ :** తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు అమిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసిసి ఇన్ఛార్జ్ దీపాదాస్ మున్షీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి సమక్షంలో అమిత్ కాంగ్రెస్లో చేరారు. ఏఐసిసి కార్యదర్శ రోహిత్ చౌదరి, డిసిసి అధ్యక్షుడు రోహిన్ రెడ్డితో కలిసి అమిత్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో తన అమిత్రెడ్డికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి రేవంత్ ఆహ్వానించారు. బిఆర్ఎస్ సీనియర్ నేత, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సైతం గత కొంత కాలంగా పార్టీ అధిష్టానంపై అసంతృప్తితో ఉన్నారు. నల్లగొండలో గుత్తా సుఖేందర్– జగదీశ్ రెడ్డి మధ్య కోల్డ్ వారు నడుస్తోందని పార్టీ శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గుత్తా ఫ్యామిలీ కాంగ్రెస్ గూటికి వెళుతుందని ప్రచారం జరిగింది. ఇప్పుడు అమిత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరడంతో అది నిజమైంది.

## నేడే తెలంగాణ 10వ తరగతి పరీక్షా ఫలితాలు విడుదల

**హైదరాబాద్** తెలంగాణ 10వ తరగతి పరీక్షా ఫలితాలు రేపు(మంగళవారం) విడుదల కాబోతున్నాయి. రేపు ఉదయం 11 గంటలకు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ ఫలితాలు ఆన్ లైన్ లో విడుదల కాబోతున్నాయి. 10వ తరగతి ఫలితాల విడుదలకు ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పదో తరగతి పరీక్షల ఫలితాలను అధికారిక వెబ్ సైట్ లో చెక్ చేసుకోవచ్చు.

## పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎక్కడా గెలిచే పరిస్థితి లేదు

### – పట్టభద్రుల కాంగ్రెస్ ఎంఎల్ సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న

**వరంగల్ :** పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎక్కడా గెలిచే పరిస్థితి లేదని ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల కాంగ్రెస్ ఎంఎల్ సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) అన్నారు. వరంగల్ లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్య చేశారు. బిజెపి మెప్పు పొందేందుకు అన్ని స్థానాల్లో కెసిఆర్ డమ్మీ అభ్యర్థులను నియమించారన్నారు. ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలోకి వస్తే 50 శాతం బిసిలకు రిజర్వేషన్ ఇస్తుందని తెలిపారు. బిజెపికి ఓటేస్తే 'వన్ నేషన్ కాదు?జీరో ఎలక్షన్ అవుతుంది' అన్నారు.

# పుదీనా వడలు



**కావాల్సిన పదార్థాలు :** పుదీనా ఆకులు : రెండు కప్పులు, పెసరపప్పు : నాలుగు కప్పులు, శనగపిండి : అరకప్పు, పచ్చిమిరపకాయలు : ఆరు, వెల్లుల్లి రెబ్బలు : పది, జీలకర్ర : అర చెంచా, మిరియాల పొడి : పావు చెంచా, పసుపు : చిటికెడు, ఉప్పు, నూనె : తగినంత

**తయారు చేసే విధానం** పెసరపప్పును అరగంట సేపు నీటిలో నానబెట్టాలి. అందులో పచ్చిమిర్చి, వెల్లుల్లి, జీలకర్ర, పసుపు, మిరియాల పొడి వేసి మెత్తగా రుబ్బుకోవాలి. అందులో శనగపిండి, సన్నగా తరిగిన పుదీనా ఆకులు, ఉప్పు కలిపి అరగంటసేపు పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత చిన్న మూకుడులో నూనెపోసి, వేడి చేసుకోవాలి. పక్కన పెట్టుకున్న పిండిని చిన్న ఉండలుగా చేసి, చేతిలోనే వెడల్పుగా ఒత్తుకుంటూ నూనెలో వేయించాలి. ఈ వడలు అల్లం చట్నీతో ఎంతో రుచిగా ఉంటాయి.

# సెకన్లలోనే కునుకు

మునుపెన్నడూ లేనంతగా నిద్రలేమి సమస్య చాలామందిని బాధపెడుతున్నది. అలాంటి వారికి మహా అయితే రెండు నిమిషాల్లోనే నిద్రపట్టించే టెక్నిక్.. 'మిలటరీ మెథడ్'. ఈ ప్రక్రియ నిడివి రెండు నిమిషాలు. అంటే, కచ్చితంగా నూట ఇరవై సెకన్లు. కానీ చివరి పది సెకన్లు పూర్తవ్వకముందే నిద్రపట్టేస్తుందంటారు ఇప్పటికే ఫాలో అవుతున్నవాళ్లు. 'యునైటెడ్ స్టేట్స్ నేవీ ప్రీ-ఫ్లైట్ స్కూల్' ఈ మెథడ్ని కనిపెట్టింది. పైలెట్స్తో దీన్ని ఆరు వారాలపాటు ప్రాక్టీస్ చేయించారు. ఈలోపే చాలామందికి, ఇలా పడుకోగానే అలా నిద్రపట్టడం మొదలయ్యింది. మిలటరీ స్లీప్ మెథడ్లో ముందుగా ముఖాన్ని రిలాక్స్ చేయాలి. అంటే నోటి లోపలి కండరాలతో సహా రిలాక్స్ చేయాలన్నమాట. తర్వాత భుజాలపై ఎలాంటి ఒత్తిడీ లేకుండా వదులు చేయాలి. ఆపైన ఛాతీ భాగం, తొడలు, కాళ్లకు పూర్తిగా రెస్ట్ ఇవ్వాలి. చివరగా మెదడులో ఎలాంటి ఆలోచనలు లేకుండా కామ్డౌన్ అవ్వాలి. అంతే, పది సెకన్లలోనే నిద్ర పట్టేస్తుంది. జో అచ్యుతానంద జోజో ముకుందా!

# రిక్షా కార్మికులు, సోది చెప్పేవారి జీవన ప్రమాణాలు పెరిగేందుకు కృషి చేస్తా

**రిక్షా తొక్కి, తంబూర వాయించిన జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్**

ప్రపంచీకరణ నేపథ్యంలో కాలంతో పాటు రిక్షా కార్మికులు, సోది చెప్పే వారి నైపుణ్యం మెరుగు పరుచుకోపోవటంతో వారి ఆదాయం తగ్గి ఇబ్బంది పడుతున్నారని వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు తమ వంతుగా కృషి చేస్తానని జైభీమ్ రావ్ భారత్ పార్టీ సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఉదయం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పురవీధులల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాలంతో పోటీ పడుతూ త్వరితగతిన గమ్యస్థానాలకు చేరాలని ప్రజలు రిక్షా నుంచి ఆటో ఇతర వాహనాలు ఆశ్రయిస్తుండడంతో రిక్షాకు ఆదరణ తగ్గిపోయింది అన్నారు. దింతో వారికి రోజువారి కూలి కూడా రాకపోవటంతో కుటుంభం గడవటమే కష్టంగా ఉందని పేర్కొన్నారు. అలాంటి వారికి పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్, నేను అండగా ఉంటూ సబ్సిడీ రూపంలో ఆటోలు అందజేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలో కంప్యూటర్, స్మార్ట్ ఫోన్లు వలన తంబూరతో ఇంటింటికి తిరుగుతూ సోది చెప్పే వారి జీవం ప్రమాణం కూడా తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారని. రిక్షా కార్మికులు, సోది చెప్పేవారిని కేవలం ఓటు బ్యాంకు గా వాడుకుంటున్నారే గాని వారిని ఆదుకోవడం లేదని చెప్పారు.

మేము వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని అనంతరం ఆయన రిక్షా తొక్కి సోది చెప్పే తంబురాను వాయించటం చూపర్లను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో నాయకులు మహంకాళి వెంకట్రావు కొరబండి రాబర్ట్ దాసరి వెంకటేశ్వర్లు, దుగ్గి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులకు నేరుగా డబ్బులు అందజేస్తాం

**కౌతాళం** పెన్షన్ దారులకు తమ పెన్షన్ కొరకు గ్రామ, వార్డు సచివాలయలకు రావలసిన అవసరం లేదు అని ఎంపీడీవో రఘునాథ గుప్తా తెలియజేశారు. పెన్షన్ చెల్లింపు విధానం ప్రధానంగా రెండు పద్ధతిలో ఉంటుంది. ఒకటి పెన్షన్ దారులకు నేరుగా అకౌంట్ కు పంపించుట, రెండవది అంగవైకల్యం, తీవ్ర ఆరోగ్య సమస్యలు మంచానికే పరిమితమైన మెడికల్ పేషెంట్లు వారికి సచివాలయ సిబ్బంది ద్వారా నేరుగా వారి ఇంటి వద్దకే పెన్షన్ మంజూరు చేయుట అని తెలిపారు.

## గుంటూరు నగరంపాలెం సీఐ వీఆర్‌కు బదిలీ

**గుంటూరు** గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్ సీఐ లోకనాదం ను వీఆర్ కు పంపిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. గుంటూరు నగరంలోని ఏసు భక్త నగర్ కు చెందిన విడుదల రజినీ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయటానికి వెళ్తున్న క్రమంలో ఆమెని కిడ్నాప్ చేశారనే ఆరోపణలు చోటు చేసుకున్నాయి. ఈ ఘటన సంబంధించి ఉన్నతాధికారులకు సరైన సమాచారం అందించడంలో నిర్లక్ష్యం వహించారనే కారణంతో ఆయనను వీఆర్ కు పంపించారు.

## తిరుమలలో నిలిచిన జనసేన ప్రచారం

**తిరుమల** తిరుమలలో జనసేన ప్రచారంలో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. కూటమి అభ్యర్థులకు మద్దతుగా జనసేన తిరుపతి ఇన్చార్జ్ కిరణ్ రాయల్ కొండ పై ఉన్న బాలాజీ నగర్ లో ప్రచారం మొదలుపెట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ప్రచారాన్ని అడ్డుకున్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ప్రచారాన్ని ఎలా అడ్డుకుంటారని కిరణ్ రాయల్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. చివరకు ప్రచారం ఆపేసి వెనుదిరిగారు

## కిషన్ రెడ్డి ఏం చెశారో చెప్పాలి

**సికింద్రాబాద్** కేంద్రమంత్రి గా సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రజలకు ఏం మేలు చేశారో చెప్పగలరా అని కిషన్ రెడ్డి ని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ ప్రశ్నించారు. సోమవారం ఆయన మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, సనత్ నగర్, సికింద్రాబాద్ నియోజకవర్గాల ఎన్నికల ఇంచార్జి లు వెంకట్ రెడ్డి, మేడే రాజీవ్ సాగర్, సనత్ నగర్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి లతో కలిసి సనత్ నగర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సనత్ నగర్ లోని డివిఎం కాలనీ నుండి అశోక్ కాలనీ, వెల్ఫేర్ గ్రౌండ్, శ్యామల కుంట, ఉదయ్ నగర్ తదితర ప్రాంతాల మీదుగా 60 ఫీట్ రోడ్డు వరకు ప్రచారం నిర్వహించారు. దారిపొడవునా ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలు, పూలమాలలతో స్వాగతం పలికారు. సనత్ నగర్ బస్టాండ్ వద్ద పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అభ్యర్థి పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని, అందుకే అసెంబ్లీ ఎన్నికల లలో బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఃఖీూ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డి ఏనాడు నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ఃఏఖ కి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రచారంలో సనత్ నగర్, అమీర్ పేట డివిజన్ ఃఖీూ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, హన్మంతరావు, నాయకులు ఖలీల్, సురేష్ గౌడ్, కరీం లాలా, ఫాజిల్, నోమాన్, పి. శేఖర్, రాజేష్ ముదిరాజ్, అశోక్ యాదవ్, శ్రీహరి, భూపాల్ రెడ్డి, ఆకుల రాజు, కుమార్, వనం శ్రీనివాస్, శ్యామ్ సన్, జమీర్, పుష్పాలత, సరిత గౌడ్ పాల్గోన్నారు.

## వైసీపీ మేనిఫెస్టో చిత్తు కాగితం

- జగన్ కు ప్రజలే గుణపాఠం చెప్తారు
- కూటమితోనే అభివృద్ధి
- పశ్చిమ ఎన్నికల ప్రచారంలో సుజనా చౌదరి

**విజయవాడ** అమరావతిని అణగదొక్కి ఏపీ అభివృద్ధికి అడ్డంకులు సృష్టించిన వైసీపీకి ఎన్నికల్లో ఓటుతోనే బుద్ధి చెప్పాలని పశ్చిమ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి పిలుపునిచ్చారు. సోమవారం 38 డివిజన్ లో సుజనా ప్రచారం చేశారు. 38వ డివిజన్ టీడీపీ అధ్యక్షురాలు పితాని పద్మ, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు తమ్మిన లీలా కరుణాకర్, జనసేన డివిజన్ అధ్యక్షుడు నాళం ఠాకూర్ తో కలిసి పున్నమిఘాట్ , విద్యాధరపురం, కుమ్మరిపాలెం, కొట్టేటి కోటయ్య వీధి, నాలుగు స్తంభాల సెంటర్ తదితర ప్రాంతాల్లో సుజనా పర్యటించారు. సుజనాకు స్థానికులు తమ సమస్యలను చెప్పుకున్నారు. ఎన్నికల్లో వైసీపీకి సరైన రీతిలో బుద్ధి చెప్పాలని సుజనా పిలుపునిచ్చారు. అయిదేళ్ళ వైసీపీ పాలనలో మంత్రిగా పనిచేసిన వెల్లంపల్లి విజయవాడ పశ్చిమ నియోజవర్గానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. పాత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుండా వైసీపీ కొత్త మేనిఫెస్టో విడుదల చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ మేనిఫెస్టో ఒక చిత్తు కాగితం అని సుజనా అభివర్ణించారు.యువతకు ఉద్యోగాలు లేవు పట్టుమని పది పరిశ్రమలు రాలేదు కల్తీ లిక్కర్ తో ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ఓటు ద్వారానే బుద్ధి చెప్పాలన్నారు. నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీలకు అండగా ఉంటానని వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షిస్తామని హజ్ హౌస్ నిర్మాణాలను చేపట్టి అభివృద్ధికి సహకరిస్తామని వివరించారు ఎన్డీ హయాంలో దేశంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కూటమితోనే అభివృద్ధి మరింత సాధ్యమన్నారు. ఏపీ ప్రయోజనాల కోసమే బీజేపీ-టీడీపీ- జనసేన కూటమిగా ఏర్పడ్డాయని ప్రజలందరూ భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఎం ఎస్ బేగ్ , టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, గొల్లపూడి మాజీ సర్పంచ్ బొమ్మసాని సుబ్బారావు, బీజేపీ నాయకులు పైలా సోమినాయుడు, మాజీ కార్పొరేటర్లు అబ్దుల్ ఖాదర్, కరిముల్లా, టీడీపీ డివిజన్ మాజీ అధ్యక్షులు సురభి బాలు సుజనాకు మద్దతుగా నిలిచారు.

## వైసిపి పార్టీకి భారీ షాక్

- స్పీడు పెంచిన సైకిల్
- కరెంటు కోతలతో ఫ్యాన్ విలవిలా



**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు మండలంలోని మసీదుపురం గ్రామానికి చెందిన వైసిపి పార్టీ కురువ, బోయ, వడ్డే, వడ్ల, ముస్లిం కమ్యూనిటీ సభ్యులు తిమ్మప్ప, బ్రహ్మయ్య, తిరుమల, ఈరన్న, దస్తగిరి, మాబు, ఉరుకుందు, నరసింహుడు, చిన్న పెద్దయ్య మరియు వారి అనుచరులు సుమారు 100 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి ఎమ్మిగనూరు మండల టిడిపి కమిటీ సభ్యులు, మరియు మసీదుపురం గ్రామ టిడిపి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఉమ్మడి టిడిపి అభ్యర్థి గౌ శ్రీ డా బి జయనాగేశ్వర రెడ్డి గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం లేదని, వైసిపి పార్టీ తుగ్లక్ నిర్ణయాల వల్ల విసిగి వేసారి టిడిపి పార్టీలోకి చేరుతున్నట్లు వారు ప్రకటించారు

## చిన్నారి అదృశ్యం



**మహబూబ్ నగర్** మహబూబ్నగర్ మండలం బొక్కలోనిపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి మూడేళ్ల బాలుడు అదృశ్యం కావడం మిస్టరీగా మారింది.

రాత్రి తల్లిదండ్రుల వద్ద నిద్రిస్తున్న బాలుడు ఉదయం లేచి చూసే సరికి కనిపించకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు జాగిలాల సహాయంతో గ్రామంలో గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసు జాగిలాల రైల్వే లైన్ వరకు వెళ్లి నిలిచిపోయాయి. బాలుడిని ఎవరైనా ఎత్తుకువెళ్లారా లేక జంతువులు దాడిచేసి ఎత్తుకెళ్లాయా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు..

## కాంగ్రెస్ అభ్యర్దిని అడ్డుకున్న మహిళలు

**నిజామాబాద్** నిజామాబాద్ జిల్లా ఇంధల్వాయి మండలం గన్నారం లో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతలను మహిళలు అడ్డుకున్నారు. అభ్యర్థి జీవన్ రెడ్డి సహా ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి భూపతి రెడ్డి లను నిలదీసారు. ఆరు గ్యారంటీ లు ఎక్కడ అంటూ ప్రశ్నించారు. ప్రసంగాలకు అడ్డు అడ్డుతగలడంతో కాంగ్రెస్ నేతలు ఆగ్రహించారు.దాంతో పార్టీ ప్రచారం గందరగోళంగా మారింది.

## దాతల సహకారంతో వచ్చిన డబ్బులు ఎగోలపు మల్లేశంకు అందజేసిన నేచర్ యూత్ క్లబ్ సోసియేషన్



**రామడుగు** రామడుగు మండలం గోపాలరావు పేటకు చెందిన ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారు ఎగోలపు మల్లేశం భారతమ్మకు మెరుగైన చికిత్స కొరకు నేచర్ యూత్ అసోసియేషన్ గోపాల్ రావు పేట వారు దాతల సహకారంతో నాలుగు లక్షల నాలుగువేల260 రూపాయలు జమ చేసి గాయపడిన ఎగోలపు మల్లేశం వారి తమ్ముడు ఎగోలపు కొమురయ్యకు సోమవారం నేచర్ యూత్ అసోసియేషన్ చేతులమీదుగా ఎగోలపు కొమురయ్యకు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో నేచర్ యూత్ క్లబ్ అధ్యక్షులు కాసారాపు పరశురామ్ గౌడ్ ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీకాంత్ గౌడ్ ఉపాధ్యక్షులు గడ్డం రత్నాకర్ యూత్ క్లబ్ సభ్యులు గౌడ సంఘం అధ్యక్షులు కొండ వెంకటయ్య గౌడ్ ఎంపిటిసిలు ఎడవల్లి నరేందర్ రెడ్డి ఎడవల్లి కరుణశ్రీ పాపిరెడ్డి తాజా మాజీ ఉపసర్పంచ్ ఎడవల్లి మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచ్ నేరెళ్ల అంజయ్య గౌడ్ ముదిగంటి మధు కర్ర విద్యాసాగర్ రెడ్డి ఎడవల్లి నరసింహారెడ్డి బుర్ర దేవుని వెంకటేశం గౌడ్ బత్తిని గంగయ్య గౌడ్ పొన్నం లింగస్వామి గౌడ్ కొండ మునీందర్ గౌడ్ అలువాల విష్ణు పూడూరి మల్లేశం గౌడ్ బుర్ర సాయిలు గౌడ్ ఏపూరి వెంకటేశం గౌడ్ నేరెళ్ల తిరుపతి గౌడ్ ముంజ ముత్తయ్య గౌడ్ కొలిపాక తిరుపతి రాగుల అశోక్ గౌడ్ ఇనుగుర్తి రఘు దాసరి అనిల్ దాసరి రవిశాస్త్రి దాసరి కనకయ్య గాజులవేణి మహేష్ నరేష్ కాసారపు శ్రీకాంత్ గౌడ్ సోషల్ మీడియా కన్వీనర్ కాసారాపురాజు గౌడ్ ఏపూరి నరేష్ గౌడ్ ఏగోళపు ప్రేమ్ కుమార్ గౌడ్ పైండ్ల మధు నేరెళ్ల నవీన్ గౌడ్ కర్బూజా ప్రవీణ్ గౌడ్ మీడియా మిత్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించి మానవత దృక్పు తాన్ని చాటుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా నేచర్ యూత్ అసోసియేషన్ తరపున వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## వైసిపికి 11వ వార్డు యూత్ మద్దతు




**కర్నూలు** కర్నూల్ నగరం 11 వ వార్డు యూత్ జగనన్న చేసిన అభివృద్ధి మరియు సంక్షేమంకు ఆకర్షితుల నేడు బాబు బాయ్ ఆధ్వర్యంలో ఆరిఫ్, షబ్బీర్, ఉమర్ ఫరూక్, ఇర్ఫాన్ మరియు వారి మిత్ర బృందం కర్నూలు నియోజక వర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏ ఎం డి ఇంతియాజ్ మరియు కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వైసిపి ఆఫీసు నందు వైసీపీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఎం డి ఇంతియాజ్ వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## వైసీపీ ప్రభుత్వంలో ఇంటింటికి సంక్షేమం



**తుగ్గలి** వైసీపీ ప్రభుత్వంలో ఇంటింటికి సంక్షేమం అందిందని పత్తికొండ నియోజకవర్గం వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి కోడలు రమ్యా రెడ్డి తెలియజేశారు.శనివారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల లింగనేని దొడ్డి, బొందిమడుగుల,నునుసురాళ్ల మరియు నల్లగుండ్ల గ్రామాలలో రమ్య రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. వైసీపీ ప్రభుత్వంలో కులమతాలకు అతీతంగా మరియు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయని ఆమె తెలియజేశారు. త్వరలో జరగబోయే ఎన్నికలలో మరోసారి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ఆమె ప్రజలకు వివరించారు. పత్తికొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కంగాటి శ్రీదేవి, ఎంపీ అభ్యర్థిగా బివై రామయ్య ను అత్యధిక మెజారిటీతో గెలిపించి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఆమె ఇంటింట ప్రచారాన్ని కొనసాగించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జిట్టా నాగేష్,వైస్ ఎంపీపీ ఎర్ర నాగప్ప,జొన్నగిరి విద్యా కమిటీ చైర్మన్ రఘు,పగిడిరాయి జగన్నాథరెడ్డి, జడ్పిటిసి పులికొండ నాయక్,ముడియాల ఈశ్వర్ రెడ్డి,నాగిరెడ్డి, ఎంపీటీసీ సుంకన్న, నల్లగుండ్ల గోపాల్ రెడ్డి,జొన్నగిరి ఓబులేసు, పకీరప్ప,శభాష్ పురం హనుమంతు, తుగ్గలి శ్రీనివాసరెడ్డి,తుగ్గలి మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,అట్ల గోపాల్ రెడ్డి, బసిరెడ్డి, పెండేకల్ కారం భాస్కర్ రెడ్డి, నాగభూషణం రెడ్డి,ఎర్రగుడి రామచంద్రా రెడ్డి,గోపాల్ రెడ్డి, లంకాయ పల్లి హనుమంత్ రెడ్డి,కడమ కుంట్ల అమర్నాథ్ రెడ్డి తదితర మండల వైసీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన వారికి ఆర్డిటి వారి ఆధ్వర్యంలో ఉచిత విద్య

**తుగ్గలి** 2024 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఆర్డిటి ఉచిత విద్య ఇచ్చేందుకు అర్హత పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఆర్డిటి వారు తెలిపారు.ఈ సందర్భంగా మండల ఆర్డిటి కోఆర్డినేటర్ రామాంజనేయులు శనివారం మాట్లాడుతూ మార్చి 2024 నందు పదవ తరగతి నందు పాసైన విద్యార్థులు ఆర్ డి టి సెట్-2024 కు అప్లై చేసుకోవటానికి సంస్థ అవకాశం కల్పించిందన్నారు.స్టేట్ సిలబస్ వారు 500 ఆపైన మార్కులు వచ్చిన వారు సెంట్రల్ సిలబస్ విద్యార్థులు 420 ఆపైన మార్కులు వచ్చిన వారు ఆర్డిటి వెబ్సైట్ నందు మే 4వ తేదీ లోపు వాళ్ళ ఏరియా ఆర్.డి.టి ఆఫీస్ కి వచ్చి అప్లై చేసుకోవాలన్నారు.దరఖాస్తు ఫారం తో పాటు టెన్త్ క్లాస్ మార్క్స్ కార్డ్,హాల్ టికెట్,విద్యార్థి ఆధార్ కార్డ్,తండ్రి ఆధార్ కార్డు,తల్లి ఆధార్ కార్డు,స్టడీ సర్టిఫికేట్ రేషన్ కార్డ్ ,కులము మరియు ఆదాయం సర్టిఫికేట్ ,4 పాస్ ఫోటోలు సమర్పించాలన్నారు.అలాగే విద్యార్థి వారి పేరెంట్ ఒక్కరు తప్పక రావాల్సి ఉంటుందన్నారు.ఎస్సీ,ఎస్టీ పిల్లలు ఏ పాఠశాల నందు చదివినను అర్హులన్నారు.ఇతరలు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉంటేనే అర్హులన్నారు.అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పిల్లలు ఇందుకు అర్హులని, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఇందుకు అర్హులు కారు అని తెలిపారు.పరీక్ష మే 19వ తేదీ ఉంటుందన్నారు. ఇంకా వివరాల కొరకు సెల్ నెంబర్ 8142564628 కి ఫోన్ చేయాలని తెలిపారు.

## వైసీపీలో చేరిన పరమాన్ దొడ్డి గ్రామం టిడిపి నాయకులు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బుట్టా రేణుక



**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు మండలం పరమాన్ దొడ్డి గ్రామం లో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక సమక్షంలో మండల అధ్యక్షుడు బి.ఆర్ బసిరెడ్డి గారి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలం పరమానందొడ్డి గ్రామం టిడిపి నాయకులు తెలుగు చిన్న నరసన్న, తెలుగు రామాంజనేయులు,తెలుగు గోవిందు, తెలుగు రంగన్న, తెలుగు హనుమంతు,టిడిపిని వీడి వైయస్సార్ పార్టీలో చేరడం జరిగింది.వీరిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పరమాన్ దొడ్డి గ్రామ వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, గొల్ల రంగన్న, బోయ అనుమప్ప,చాకలి ఈరన్న, చాకలి మల్లయ్య, నరసప్ప, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయం

**సిద్దిపేట** దుబ్బాక రెడ్డి ఫంక్షన్ హాల్లో మెదక్ పార్లమెంట్ కిసాన్ మోర్చా సమ్మేళనం కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు, కిసాన్ మోర్చా నాయకులు పాల్గోన్నారు.రఘునందన్ రావు మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి డబ్బులు పెట్టి ఓట్లు కొనడం మాత్రమే తెలుసు. ఎంపీ ఎన్నికలయ్యాక కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరడం ఖాయం. గల్లీలో, ఢిల్లీలో లేని కారు పార్టీని గెలిపిస్తే మనకు మిగిలేది శూన్యం. గతంలో కెసిఆర్ వంద అబద్ధాలు ఆడితే రేవంత్ రెడ్డి వెయ్యి అబద్ధాలు ఆడేందుకు సిద్దంగా ఉన్నాడని అన్నారు.

# టెక్ హబ్‌ను ట్యాంకర్ హబ్ చేశారు

కర్ణాటక ముఖ్యమంత్రి కుర్చీ సమస్యను పరిష్కరించలేకపోయిందని ప్రధాని నరేంద్ర మోదీ ఎద్దేవ చేశారు. సీఎం పదవి కోసం, అధికారం కోసం సీఎం సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య ఇంకా పోరు నడుస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి పెద్ద తప్పు చేశామని కర్ణాటక ప్రజలు ఇప్పుడు పశ్చాత్తాపపడుతున్నారని, కర్ణాటకలో బీజేపీకి మద్దతు తగ్గలేదని, కాంగ్రెస్ పనితీరుతో మా మద్దతు ఇంకా పెరిగిందని ప్రధాని మోదీ అన్నారు. కర్ణాటకలో అధికారంలోకి వచ్చి ఇంతకాలం అయినా ఇప్పటికీ ముఖ్యమంత్రి పదవికాలం విషయం గురించి కాంగ్రెస్ నాయకులు తేల్చలేదని, సీఎం ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది కానీ సీఎం కుర్చీ సమస్య, ప్రజల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు.కర్ణాటక రాష్ట్రంలో శాంతిభద్రతలు కుప్పకూలాయని, కర్ణాటకలో శాంతిభద్రతలు, ఆర్థిక పరిస్థితి బాగా లేదని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం పని చేయడంలేదని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. కర్ణాటకలో లా అండ్ ఆర్డర్ కుప్పకూలిందని, ఆ రాష్ట్రంలో బాంబు పేలుళ్లు, హత్యలు జరుగుతున్నాయని, ఆ రాష్ట్రం ఆర్థికంగా దివాలా అంచున ఉందని మోదీ ఆరోపించారు. భారతదేశాన్ని గొప్ప దేశంగా మార్చడంలో బెంగళూరు చాలా పెద్ద పాత్ర పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తు చేశారు. బెంగళూరును ఇంతకు ముందు టెక్ హబ్‌గా పిలిచేవారని, అయితే ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత టెక్ హబ్ కాస్తా ట్యాంకర్ హబ్‌గా మార్చారని, ఐటీ హబ్ ప్రజలు నీటి కోసం ఆరాటపడుతున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. యువత స్కాలర్‌షిప్‌ల సంఖ్య తగ్గించబడ్డాయి. ప్రజలను ఓట్లు అడిగడానికి వాళ్లకు ముఖంలేదని, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తన సోదరుడు డీకే సురేష్ కోసం ఓట్లు అడుగుతున్నారని, డీకే శివకుమార్ ముఖ్యమంత్రి కావాలని నాటకమాడుతున్నారని ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సీఎంకు సమన్లు

విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కర్ణాటకలోని సేడం ఎన్నికల ప్రచార సభలో ఉన్న రేవంత్ రెడ్డి అదే వేదికపై నుంచి తనకు ఇచ్చిన సమన్లపై కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ విధానాలను ప్రశ్నించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రికి, గాంధీ భవన్ నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇస్తున్నారని విమర్శించారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను ఉసిగొల్పి ప్రత్యర్థి పార్టీల నేతలను వేధిస్తున్నారని విమర్శించారు. కర్ణాటకలో అన్ని ఎంపీ స్థానాలను కాంగ్రెస్ గెలవాలని రేవంత్ పిలుపు ఇచ్చారు. మోదీ విధానాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ ఎంతో పోరాటం చేస్తున్నారని ఈ పోరాటంలో కర్ణాటక నుంచి 25 ఎంపీలను గెలిపించి మోదీని గద్దె దించడానికి మీరు సహకరించాలని రేవంత్ రెడ్డి కోరారు. కర్ణాటక రాష్ట్రానికి కరువు వస్తే మోదీ ఎలాంటి సహాయం చేయలేదని అన్నారు. మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఏమి లేదని ఖాళీ చెంబు ఒక్కటి మాత్రమే ఇచ్చారని ఎద్దేవా చేశారు. "ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకే బీజేపీ 400 సీట్లు కావాలంటోంది. రిజర్వేషన్లు కావాలనుకుంటే కాంగ్రెస్ ను గెలిపించండి. ఈ ప్రాంతం నుంచి వచ్చిన ఖర్గే ఏఐసీసీ అధ్యక్షుడి స్థాయికి ఎదిగారు. మల్లికార్జున ఖర్గేకి మీరు మద్దతుగా నిలవాల్సిన బాధ్యత ఉంది. గుజరాత్ మోదీకి అండగా ఉన్నట్లే కర్ణాటక ఖర్గేకు అండగా నిలవాలి. కర్ణాటక నుంచి 25 ఎంపీ సీట్లలో కాంగ్రెస్ ను గెలిపించాలి. ఈ ఎన్నికలు కర్ణాటక వర్సెస్ గుజరాత్. బీజేపీపై పోరాటం చేసే వారికి అమిత్ షా నోటీసులు ఇస్తున్నారు. సోషల్ మీడియాలో బీజేపీని ప్రశ్నించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రినైన నాకు, గాంధీ భవన్ నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపిస్తున్నారు. మొన్న కర్ణాటకలో, నిన్న తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రేపు దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# ఇళ్ల వద్దనే పెన్షన్ల పంపిణీ సాధ్యమే

కర్నూలు జిల్లా గూడూరులో చంద్రబాబు క్యాంప్ సైట్ లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ 'ఏపీ సీఎం వైఎస్ జగన్ తన బాధ్యతలను విస్మరించారు. జవాబుదారీ తనానికి బదులుగా ఎం శవరాజకీయాలు చేస్తున్నాడు. ఇంటి వద్దే పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉన్నా, స్వార్థ ప్రయోజనాల కోసం అలా కుదరదని చెప్తున్నారు. వాలంటీర్లతో పెన్షన్ పంపిణీ చేయొద్దని ఎన్నికల సంఘం చెప్పింది. పెన్షన్ల పంపిణీని ఏపీ ప్రభుత్వం రాజకీయం చేస్తోంది. ఏప్రిల్ 1వ తేదీన పెన్షన్లు ఇవ్వాల్సి ఉన్నా, డబ్బుల్లేక 3వ తేదీన పెన్షన్ ఇవ్వాలని మార్చి 28న సర్క్యులేషన్ విడుదల చేశారు. వాలంటీర్లతో పెన్షన్లు పంపిణీ చేయొద్దని మార్చి 29న ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చింది. డబ్బులు లేక పెన్షన్లు వాలంటీర్లతో పంపిణీ చేయలేదు, అదే సమయంలో వైసీపీ నేతలు వృద్ధులను ఎండలో పదేపదే సచివాలయాల చుట్టూ తిప్పించారు. ఈ కుట్రల కారణంగా 33 మందిని చనిపోయారు. ఆ మరణాలు ప్రభుత్వ హత్యలే. వారు ఆత్మహత్య చేసుకోలేదు' అని వివరించారు.

### జగన్ కుట్రలో అధికారులు భాగమయ్యారు

ఏప్రిల్ నెలకు సంబంధించి వైసీపీ చేసిన కుట్ర, కుతంత్రం వల్ల 33 మంది ప్రాణాలు కోల్పోయారు. నెల రోజుల కిందటి కుట్రలను జగన్ మోచేతి నీళ్లు తాగే అధికారులు అమలు చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉంటే ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల కమిషన్ (ఈసీ) కింద పని చేయాలి. సీఎస్, గవర్నర్, ఎన్నికల కమిషన్ ను కలిసి పెన్షన్లు ఇంటి వద్దే పంపిణీ జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశాం. సచివాలయాల్లో ఇవ్వకుండా నేరుగా ఇంటి వద్దే ఇవ్వొచ్చు. ఈసీ మాట పెడచెవిన పెట్టి పెన్షనర్ల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని చెబుతున్నారు.బ్యాంక్ అకౌంట్ లేని వాళ్లకు మాత్రమే ఇళ్లకు వెళ్లి పింఛన్ పంపిణీ చేసేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. 65,49,000 మంది లబ్ధిదారుల్లో 45.92 లక్షల మంది అకౌంట్లు దొరికాయని చెబుతున్నారు. ఏప్రిల్ నెల సమయంలో లేని బ్యాంక్ అకౌంట్లు ఇప్పుడు ఎలా వచ్చాయని చంద్రబాబు ప్రశ్నించారు. 25 శాతం మందికి అకౌంట్లు లేవని ప్రభుత్వానికి ఇప్పుడెలా తెలిసిందని,భోగస్ రిపోర్టులతో కాలయాపన కాకుండా ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేయాలని చంద్రబాబు సూచించారు. బ్యాంకు అకౌంట్లో పింఛన్ డబ్బులు వేస్తే.. వాళ్లు ఎండలో బ్యాంకులు, ఏటీఎంలకు క్యూ కట్టి ప్రాణాలు పోతే ఏపీ ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని చంద్రబాబు హెచ్చరించారు. ఓటర్ స్లిప్పులు ఇచ్చేందుకు 41,230 మంది బీఎల్వోలుగా పని చేస్తున్నారని.. వీరితో పెన్షన్లు పంపిణీ చేస్తే ప్రక్రియ ఈజీగా పూర్తవుతుందన్నారు. ఎన్నికల నాటికి స్లిప్పులు కూడా ఇవ్వవచ్చని సూచించారు.

# గాంధీ భవన్ వద్ద గాడిద గుడ్డు

గాంధీభవన్ వద్ద ఏర్పాటు చేసిన గాడిద గుడ్డు కథ ఏమిటి అంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రానికి ఎన్నో హామీలు ఇచ్చి హామీలను నెరవేర్చలేదని, కేంద్ర కేంద్రం రాష్ట్రానికి ఇచ్చిన హామీల లిస్టును జతచేసి ఇచ్చింది మాత్రం గాడిదగుడ్డు అంటూ పెద్ద గుడ్డును ఏర్పాటు చేసింది. రూపాయి పంపిస్తే, 43 పైసల బిచ్చం ఇచ్చిందని, దీని నుండి విముక్తి కావాలని కాంగ్రెస్ పేర్కొంది. ఇక రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన హామీల వివరాల్లోకి వెళితేపాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా అడిగామని కానీ బిజెపి ఇచ్చింది గాడిద గుడ్డు అంటూ పేర్కొంది. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా అడిగామని, బడ్జెట్లో ఉత్తరాది రాష్ట్రాలతో సమాన వాటా కావాలని అడిగామని, కానీ బిజెపి ఇచ్చింది మాత్రం గాడిదగుడ్డు అంటూ పేర్కొంది. కనీసం ఒక్క ఐఐఎం, ఎన్ఐడి విద్యాలయం, ఒక ట్రిబుల్ ఐటీ, మెడికల్ కళాశాల కావాలని కోరిన ఇచ్చింది ఏమీ లేదని, 811 టీఎంసీ కృష్ణా జలాలలో సరైన వాటా కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ టార్గెట్ చేసింది. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, స్మార్ట్ సిటీ లో వరంగల్ మరియు కరీంనగర్, హైదరాబాద్ కు ఇండస్ట్రియల్ కారిడార్ ఏది అడిగినా ఇవ్వలేదన్నారు. నారాయణపేట హ్యాండ్లూమ్ పార్క్, ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ, ఐటీఐఆర్ %ం% ఇండస్ట్రియల్ పార్కులు, నవోదయ %ం% కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు ఏది అడిగినా బిజెపి చేయలేదని, తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ ఇచ్చింది గాడిద గుడ్డు అంటూ బిజెపి ఇచ్చింది ఇది అని పేర్కొంది. ఇక అటువంటి బీజేపీని ఎలా ఆదరిస్తారని తమ చర్య ద్వారా కాంగ్రెస్ ప్రజల్ని ఆలోచించేలా చేస్తుంది.

# కేటీఆర్ బండారమంతా బయటపెడతా

కరీంనగర్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ లోక్ సభ ఎన్నికలు దగ్గరపడుతున్నా కొద్ది రాజకీయ నేతల మధ్య మాటల తుటాలు బలంగా పేలుతున్నాయి. ఒకరిని మించి ఒకరు అన్నట్టుగా విమర్శల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుపై కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. త్వరలోనే కేటీఆర్ బండారమంతా బయటపెడతానని బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ అక్రమాస్తుల చిట్టా మొత్తం తన దగ్గర ఉందని వాటికి సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నాయంటూ బాంబు పేల్చారు. కేటీఆర్ అక్రమ ఆస్తులపై కచ్చితంగా విచారణ జరుపుతామని బండి సంజయ్ చెప్పుకొచ్చారు. ఇక జూన్ 2 తర్వాత హైదరాబాద్‌ను తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ఉమ్మడి రాజధానిగా తీసేసి కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చే కుట్ర జరుగుతుందని కేటీఆర్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ మేరకు కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం కూడా కుదిరిందని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. కాగా ఈ వ్యాఖ్యలపై స్పందించిన బండి సంజయ్ అసలు హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేసే ఉద్దేశం బీజేపీకి ఏమాత్రం లేదంటూ కేటీఆర్ వ్యాఖ్యలను కొట్టిపారేశాడు. హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేస్తారంటూ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

# ప్రతిపక్షాలవి కులతత్వ, కుటుంబ రాజకీయాలు

మంది బెయిల్ పై బయట ఉన్నారని విమర్శించారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో బలమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రతి సీటుపై కమలం వికసించడం అవసరమన్నారు. గతంలో వాగ్దానం చేసినట్టుగానే అయోధ్యలో రామలల్లా విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేశారన్నారు. జమ్మూ కశ్మీర్ నుంచి ఆర్టికల్ 370ని తొలగించడం ద్వారా బీజేపీ బలమైన దేశంగా గుర్తింపు పొందిందన్నారు. దీంతో ఒకే గుర్తు, ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని అనే సంకల్పాన్ని బలపర్చినట్టు అయిందన్నారు. కాంగ్రెస్ పదేళ్ల పాలనలో నిరాశ, నిస్పృహతో నిండిన ప్రభుత్వం ఉండేదని, ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదన్నారు. గతంలో ప్రధానితో చర్చలు జరిపేందుకు ఉగ్రవాదులను ఆహ్వానిస్తే ఎన్‌డీఏ హయాంలో అగ్రదేశాధినేతలు ప్రధానితో చర్చలు జరుపుతున్నారన్నారు.

### అవినీతి కూపంగా యూపీఏ పాలన

యూపీఏ పాలన అవినీతి కూపంగా మారిందన్న జేపీ నడ్డా.. పదేళ్లలో 2జీ, 3జీ, బొగ్గు కుంభకోణాలు వెలుగులోకి వచ్చాయని విమర్శించారు. జలాంతర్గామి కుంభకోణం వంటివి దేశ ప్రతిష్టను మంటగలిపాయని విమర్శించారు. పదేళ్లలో మోదీ నేతృత్వంలో అవినీతికి ఆస్కారం లేకుండా పాలన సాగిందన్నారు. 70 ఏళ్లుగా గిరిజనుల గురించి ఎవరూ పట్టించుకోలేదని, ప్రధాని మోదీ గిరిజనుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. తెలంగాణలోని రామప్ప దేవాలయాన్ని యునెస్కో వారసత్వ జాబితాలో చేర్చడంలో ప్రధాని కీలక పాత్ర పోషించారన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో గిరిజనుల ఆత్మగౌరవ దినోత్సవాన్ని ప్రకటించబడిందన్న విషాన్ని జేపీ నడ్డా గుర్తు చేశారు. గిరిజన విశ్వవిద్యాలయాన్ని, ఏకలవ్య విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశామని, గిరిజనులు ప్రధాన స్రవంతితో విలీనం చేసేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. గిరిజన సంఘం కోసం సమ్మక్క, సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీని స్థాపించిన విషయాన్ని జేపీ నడ్డా గుర్తు చేశారు.

### బలమైన ఆర్థిక వ్యవస్థగా పురోగామి

భారత్ గడిచిన ఐదేళ్లలో బలమైన ఆర్థిక వ్యవస్థగా పురోభివృద్ధి సాధించిందని జేపీ నడ్డా పేర్కొన్నారు. అనేక దేశాలో ప్రస్తుతం ఆర్థిక మాంద్యంతో సతమతమవుతుంటే భారత ఆర్థిక వ్యవస్థ 11వ స్థానం నుంచి ఐదో స్థానానికి ఎగబాకిందన్నారు. మోదీ నాయకత్వంలో 25 కోట్ల మంది ప్రజలు దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నారన్న నడ్డా.. నీతి అయోగ్ నివేదిక కూడా దీన్ని ధృవీకరించిందన్నారు. ప్రధానిగా మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్టిన తరువాత.. దేశ ఆర్థిక వ్యవస్థ ఐదో స్థానం నుంచి మూడో స్థానానికి చేరుకోవడం తథ్యమన్నారు. భారతదేశం నుంచి ఎలక్ట్రానిక్స్ లో ఎగుమతులు పెరిగాయని, ఔషద ఎగుమతులు 138 శాతం పెరిగిన విషయాన్ని ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రపంచంలోనే అత్యంత చౌకైన, అత్యంత ప్రభావంతమైన మందులు భారత్‌లో తయారవుతున్నాయన్న నడ్డా ఆటో మొబైల్స్ రంగంలో కూడా భారత్ జపాన్‌ను అధిగమించిందన్నారు. పదేళ్ల క్రితం వరకు మొబైల్ ఫోన్లు చైనా, తైవాన్‌లో తయారు చేయబడ్డాయని, ఇప్పుడు భారత్‌లోనే తయారు చేస్తున్నారన్నారు. మేడ్ ఇన్ ఇండియా అని ఆయా ఫోన్లపై ఉంటోందంటే మోదీ తీసుకున్న సంస్కరణల ఫలితమేనని పేర్కొన్నారు. దేశాన్ని బలోపేతం చేసేందుకు మోదీ ప్రభుత్వం గ్రామాలు, పేదలు, యువత, దళితులు, అణగారిన వర్గాలు అభ్యున్నతికి కృషి చేసిందన్నారు. 2014కి ముందుకు పంచాయతీలు అభివృద్ధికి రూ.2.5 నుంచి మూడు లక్షల వచ్చేవని, మోదీ ప్రభుత్వంలో ఈ మొత్తాన్ని ఐదు కోట్లకు పెంచారన్నారు. ప్రస్తుతం 1.5 లక్షలకుపైగా పంచాయతీలకు ఆప్టికల్ ఫైబర్ అనుసంధానం చేయడంతోపాటు రెండు లక్షల పంచాయతీల్లో ఉమ్మడి సేవా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారన్నారు.ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన కింద దేశంలోని 80 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలను అందిస్తున్నామన్నారు. 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించి మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత బీజేపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఐదు లక్షల వరకు ఉచిత చికిత్స అందించేలా భీమా సదుపాయాన్ని ప్రజలకు కల్పించామని, కిసాన్ సమ్మాన్ నిధి కింద దేశంలోని 11 కోట్ల 78 లక్షల మంది రైతుల ఖాతాలకు ఏటా ఆరు వేలు చొప్పున చెల్లిస్తున్నామన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద నాలుగు కోట్ల పక్కా ఇళ్లు నిర్మించామన్న నడ్డా వచ్చే ఐదేళ్లలో మరో మూడు కోట్ల కొత్త ఇళ్లను నిర్మిస్తామన్నారు. ఉజ్వల పథకం కింద పది కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశామన్నారు. తెలంగాణకు పన్ను, గ్రాంట్ ఇన్ ఎయిడ్ వాటాను మూడు రెట్లు పెంచేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేసిందన్న నడ్డా వరంగల్, కరీంనగర్‌ను స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇందుకోసం రూ.2700 కోట్ల కేటాయించినట్టు తెలిపారు. వరంగల్‌లో కాకతీయ పేరుతో ప్రధాన మంత్రి టెక్స్‌టైల్ పార్క్‌ను కూడా ప్రారంభించారని, రైల్వే ట్రాక్‌లకు బడ్జెట్‌ను పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. సికింద్రాబాద్ – మహబూబ్‌నగర్ విద్యుద్దీకరణ ప్రాజెక్టుకు రూ.1410 కోట్లు కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

### ఆస్తులు లాక్కునే ప్రణాళికలో ఆ పార్టీలు

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అవినీతికి ప్రాధాన్యతనిస్తున్నాయన్నా జేపీ నడ్డా ఆ రెండు పార్టీలు ఉద్దేశాలు సరిగా లేవన్నారు. ప్రజలు జీవితాంతం కష్టపడి సంపాదించిన ఆస్తిని లాక్కుకునేందుకు పన్నాగాన్ని ఆ పార్టీలు పన్నాయన్నారు. ఓబీసీ, షెడ్యూల్డ్ కులాలు, తెగలు, దళితులు, గిరిజనులు నుంచి రిజర్వేషన్లు లాక్కుని మత ప్రాతిపదికన నిర్ధిష్ట వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తోందని విమర్శించారు. మత ప్రాతిపదికన ఎవరికీ రిజర్వేషన్లు ఇవ్వబోమని, కులం, వెనుకుబాటుతనం ఆధారంగా మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. దురహంకార ఇండియా కూటమి అవినీతిపరులు, అవకాశవాదుల కూటమి అని విమర్శించారు. లాలూ దాణా కుంభకోణం, అరవింద్ కేజ్రీవాల్, కవిత మద్యం కుంభకోణం, స్టాలిన్ ప్రభుత్వం ఇసుక కుంభకోణం, మమతా బెనర్జీ మంత్రులు టీచర్ రిక్రూట్‌మెంట్ స్కామ్స్ చేశారన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, చిందంబరం, కార్తీ చిదంబరం, సంజయ్ సింగ్‌తోపాటు అనేక రాష్ట్రాల్లోని మంత్రులు జైల్లోగానీ, బెయిల్‌లో గానీ ఉన్నారని విమర్శించారు. సమావేశంలో జేపీ నడ్డాతోపాటు బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కె లక్ష్మణ్, తెలంగాణ ఇన్‌చార్జ్ పి సుధాకర్ రెడ్డి, కొత్తగూడెం అభ్యర్థి టి వినోద్ రావు, మహబూబాబాద్ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీరా సీతారామన్ నాయక్, ఇతర నాయకులు ఉన్నారు.

# ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపేయాలి

దాఖలైన అక్రమ ఇసుక తవ్వకాల కేసుపై విచారణ జరిగింది. అనంతరం సుప్రీంకోర్టు రాష్ట్రంలో అక్రమంగా సాగుతున్న అన్ని ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు గతంలో జాతీయ హరిత ట్రైబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించింది. అలాగే అక్రమ ఇసుక తవ్వకాల నిలిపివేతపై నివేదికతో మే 9వ తేదీలోగా అఫిడవిట్ దాఖలు చేయాలని కూడా సూచించింది. దీంతో పాటు ఇసుక తవ్వకాల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఎన్జీటిని కూడా సుప్రీంకోర్టు ఇవాళ ఆదేశించింది. గతంలో ఎన్జీటీ ఆదేశాల తర్వాత అక్రమ ఇసుక తవ్వకాలు జరపడం లేదని అఫిడవిట్ ఇవ్వాలని స్థానిక కాంట్రాక్టర్ అయిన జేపీ వెంచర్స్‌కు కూడా సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. పర్యావరణ అనుమతులు లేని చోట ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని ఆదేశించింది. అనుమతులు ఉన్న చోట మ్యానువల్‌గా మాత్రమే ఇసుక తవ్వకాలు చేపట్టేందుకు అనుమతి ఇచ్చింది.

# చంద్రబాబుకు ఓటు వేస్తే అన్ని పథకాలు ఆగిపోతాయి

అనకాపల్లి (ప్రశ్న న్యూస్) ఎలాగైనా అధికారంలోకి రావాలని చూస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్ని మోసాలు చేయడానికైనా వెనుకాడరని వైసీపీ అధినేత జగన్ విమర్శలు చేశారు. అనకాపల్లి జిల్లా చోడవరంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సభలో జగన్ మాట్లాడారు. ఈ సందర్భంగా తాము అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశామో చెప్పిన జగన్ మోహన్ రెడ్డి అవి కొనసాగలంటే మాత్రం వైసీపీ అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. చంద్రబాబును ఎన్నుకంటే ఇప్పుడున్న పథకాలన్నీ ఆగిపోతాయని ప్రజలకు హెచ్చరించారు. శనివారం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించిన జగన్ రోజుకు మూడు నాలుగు సభల్లో మాట్లాడుతున్నారు. అందులో భాగంగా ఇవాళ అనకాపల్లి జిల్లా చోడవరంలో మొదట ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అక్కడి నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థును గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గతంలో ఎప్పుడూ చూడని సంక్షేమం వైసీపీ పాలనలో ప్రజలు చూశారని అన్నారు జగన్. ఇంటి వద్దకే అన్ని ప్రభుత్వ పథకాలు లంచాలకు పక్షపాతానికి తావులేకుండా వలంటీర్ల ద్వారా చేరవేశామని గుర్తు చేశారు. అలాంటి సంక్షేమ పాలన ఇంకా కొనసాగలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ ఎన్నికలు ప్రజల భవిష్యత్‌కు సంబంధించినవి అని అన్నారు జగన్. అందుకే ఓటు వేసే ముందు జాగ్రత్తగా ఆలోచించి వేయాలని ప్రజలకు సూచించారు. మరోసారి మాయ మాటలు చెప్పి మోసం చేసేందుకు చంద్రబాబు కూటమితో వస్తున్నారని హెచ్చరించారు. 2014లో అలవి కాని హామీలు ఇచ్చి మోసం చేసినట్టుగానే ఈసారి కూడా చంద్రబాబు మోసం చేస్తారని విమర్శించారు. ఎన్నికల్లో గెలవడానికి ఎలాంటి హామీలు, ఎంత ఖర్చైనా పెట్టేందుకు చంద్రబాబు సిద్ధపడుతున్నరని ఆరోపించారు జగన్. చంద్రబాబు ఓటుకు ఎంతైనా ఇవ్వడానికి రెడీ అన్నారు. ఆయన డబ్బులు ఇస్తే తీసుకొని తమ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని రిక్వెస్ట్ చేశారు. మరోసారి చంద్రబాబును నమ్మితే ప్రజల పరిస్థితి గోవిందా అంటూ సెటైర్లు వేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు 2014లో ఇచ్చిన హామీలను చదవి వినిపించారు. అందులో ఒక్కటంటే ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. ఇప్పుడు మరోసారి అలానే మాయ చేద్దామని చూస్తున్నారని అన్నారు. ఆయన్ని నమ్మితే పులి నోట్లో లేదా కొండ చిలువ నోట్ల తలపెట్టినట్టే అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# బీజేపీకి 200 సీట్లు దాటవు, కూటమికీ మెజారిటీ రాదు

తినమని ఎద్దేవా చేశారని కేసీఆర్ గుర్తు చేశారు. గోదావరి నీళ్లను కేంద్రం ఎత్తుక పోతానంటే ఇక్కడవున్న కేంద్రమంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు తెరుస్తాలేరని విమర్శించారు. మరి ఈ దద్దమ్మలు మనకు ఎందుకని అన్నారు. నేను సీఎంగా ఉన్న సమయంలో ఈ ప్రతిపాదనను మోదీ తన ముందు పెడితే తన తల తెగిపడ్డా ఒప్పుకోనని చెప్పానని గుర్తు చేశారు.

### ఎవరికీ మెజారిటీ రాదు

"బీజేపీకి 200 సీట్లు కూడా వస్తలేవు అంతా ఉత్తదే. దాదాపు 12 పార్లమెంటు సీట్లు మనం గెలువబోతున్నాం. ఏ కూటమికి మెజారిటీ రాట్లేదు. మనం ఎక్కువ ఎంపీలను గెలిస్తే రాబోయే సంకీర్ణ ప్రభుత్వంలో నామ నాగేశ్వర్ రావు కేంద్రమంత్రి అయితాడు. మన గోదావరి కృష్ణా నదులను ఇంకా అనేకమైన మన హక్కులను మనం కాపాడుకోవాలంటే బీఆర్ఎస్ నే గెలిపించుకోవాలి. దీక్ష సమయంలో ఖమ్మం నాకు అండగా నిలిచింది. అన్ని సంఘాలు వర్గాలు నాకు మద్దతినిచ్చాయి. నేను ఎన్నడూ మర్చిపోను. మన ప్రభుత్వంలో రైతు బంధు ఇచ్చినం, ధాన్యం కొన్నాం, కరెంటు ఇచ్చినం రైతుకు వ్యవసాయానికి ఎంతో చేసినం. దున్నేవానికి భూమి తినేవానికి ఇస్తారాకు గీకిటోనికే గుండు అని ఎన్నో నినాదాలు తెచ్చింద్రు కమ్యునిస్టులు.

### ఎన్టీఆర్ ను మించిన సంక్షేమం

కానీ వీరెవరూ చేయని సంక్షేమాన్ని కేవలం ఆనాడు ఎన్టీఆర్ మహానీభావుడు చేసి చూయించిండు. ఎన్టీఆర్ వచ్చినంకనే మనందరికీ రెండు రూపాయలకు కిలో బియ్యం ఇంకా అనేక పథకాల ద్వారా సంక్షేమం అందించిండు. ఎన్టీఆర్ తర్వాత మన తెలంగాణ ప్రభుత్వంలో ఎన్టీఆర్ ను మించి సంక్షేమం అమలు చేసుకున్నాం. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అలవిగాని హామీలిచ్చింది. ఇప్పుడు ఇచ్చిన హామీలన్నీ ఎటుబాయే? తులం బంగారం తుస్సు మన్నది, అడిగితే కాంగ్రెస్ కస్సు మంటున్నది. కరెంటు ఎటుపోయింది. మొన్న మహబూబ్ నగర్లో కరెంటు పోయిందంటే భట్టి విక్రమార్క పోలేదు అంటుండు. ఉస్మానియా యూనివర్సిటీకి నీళ్ళు ఇచ్చే దిక్కు లేదు. పిల్లలు రోడ్లమీదికి వచ్చి లొల్లి పెడుతంద్రు. ఇది నేను ట్విటర్ లో పెట్టిన. నాడు మన ప్రభుత్వంలో నిత్యం వరి కోతలు వుంటుండే, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నిత్యం కరెంటు కోతలు ఉంటున్నాయి. మోసపూరిత హామీలిచ్చి అమలు చేయకుండా ఓట్ల కోసం తిరుగుతున్నావు. ఎందరు దేవుండ్లమీద ఒట్లు పెట్టుకుంటావు ముఖ్యమంత్రి? రుణమాఫీ ఆరు గ్యారెంటీలు ఆగస్టు 15 కల్లా గనుక అమలు చేస్తే హరీష్ రావు రాజీనామా చేస్తానంటే సీఎం ఎందుకు పోలేదు? మహిళకు రూ.2500 ఇస్తామన్నారు ఏమైనాయి? ఇచ్చింద్రా? హామీలు అమలు చేయమని అంటే, నీ గుడ్లు పీకి గోళీలు ఆడుకుంటా పండబెట్టి తొక్కుతా, నీ పేగులు దీసి మెడల ఏసుకుంటా నిన్ను చర్లపల్లి జైళ్లేస్తా అని కూతలుకూస్తుండు ఒక ముఖమంత్రి ఇట్లా మాట్లాడొచ్చా? తెలంగాణ సాధించిన నన్ను పట్టుకుని అడ్డగోలుగా తిడుతుండు.. ఈ భాషేంది? నేను జైళ్లకు తోకమట్టకు భయపడితే తెలంగాణ వచ్చునా? ఎన్నికలు అయిపోయిన తెల్లారి రేవంత్ బీజేపీలోకి జంప్ కొడుతాడని మేం అంటుంటే.. సీఎం ఒకసారి కూడా స్పందిస్తాలేదు కారణం ఏంటి? రైతులు పంటలు ఎండబెట్టింద్రు తప్ప నీళ్లు ఇవ్వలే. యుద్ధం జెద్దామా పోరాడుదామా? కాంగ్రెస్ అడ్డగోలు హామీలను సాధిద్దాం. ప్రభుత్వాల సపోర్టు లేకుండా ఏ దేశంలో కూడా వ్యవసాయం నడువదు. 25 ఎకరాల మీద రైతుబంధు ఆపుతానంటే అదొాక తీరు గానీ ఐదెకరాలకంటే ఎక్కువ ఇయ్యను అంటే ఎట్లా? కాంగ్రెస్ మెడలు వంచాలంటే బీఆర్ఎస్ కు బలం ఇయ్యాలి. మల్లా వాటర్ టాంకర్లు వచ్చే దుర్గతి ఎందుకొస్తాంది? కేసీఆర్ పక్కకు జరుగంగానే నీళ్లు ఆగిపోతాయా? యువత ఒక ఒరవడిలో కొట్టుకు పోకుండా ఆలోచించాలి భవిత మీదే. కేంద్రాన్ని కూడా నిలదీద్దాం. బీజేపీకి ఓటేస్తే గోదావరిలో వేసినట్టే. ఖమ్మం ఎంపీగా నామా నాగేశ్వరరావును గెలిపించాలి" అని కేసీఆర్ పిలుపు ఇచ్చారు.

# ఏపీ సీఎం జగన్ ప్రధాని మోదీకి దత్తపుత్రుడు

నిరాహార దీక్ష చేస్తాడు' అన్నారు.10 ఏళ్లు అయినా ఏపీ అభివృద్ధి లో ఒక్కడుగు ముందుకు పడలేదు. 10 కొత్త పరిశ్రమలు రాలేదు. హోదా వచ్చి ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందేది. హోదా రాకుంటే చంద్రబాబు, జగన్ గాడిదలు కాశారు. 15 ఏళ్లు హోదా కావాలని చంద్రబాబు అడిగారు. అధికారంలో వచ్చాకా హోదా అడిగితే జైల్లో పెట్టారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంపీలు అందరూ రాజీనామా చేయాలని జగన్ అన్నాడు. అధికారం ఇస్తే 5 ఏళ్లలో నిజమైన ఉద్యమం ఒక్కటి చేయలేదు. రాజకీయం కోసం హోదా అనే అంశాన్ని వాడుకున్నారు. నమ్మి ఓట్లు వేస్తే కనీసం రాజధాని కట్టలేదు. చంద్రబాబు సింగపూర్ లాంటి రాజధాని కడతామని అమరావతిని కాస్త భ్రమరావతి చేశారు. మూడు రాజధానులు అన్న జగన్ కనీసం ఒక రాజధాని కూడా కట్టలేదని వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు.

### ఏపీకి బీజేపీ వెన్నుపోటు

ఆంధ్రప్రదేశ్ కు బీజేపీ వెన్నుపోటు పొడిస్తే ఎవరూ నిలదేయలేదు అని షర్మిల అన్నారు. ఇంత అన్యాయం చేసినా బీజేపీతో పొత్తు పెట్టుకుంటున్నారు. చంద్రబాబుతో బీజేపీ పొత్తు, జగన్ బీజేపీకి తొత్తు ఇద్దరు బీజేపీ కి బానిసలు గా మారారని, జగన్ బీజేపీ కి దత్త పుత్రుడు అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆనాడు గోద్రా ఘటన మీద వైఎస్సార్ బీజేపీని ఉతికి ఆరేశాడు. కానీ వైఎస్సార్ వారసుడు మణిపూర్ ఘటన మీద మాట కూడా లేదని ఎద్దేవా చేశారు. జగన్ ఇచ్చిన ఒక్క హామీ నెరవేరలేదు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయలేదు. మెగా డీఎస్సీ అని దగా డీఎస్సీ చేశాడని విమర్శించారు. 23 వేల ఉద్యోగాలని చెప్పి ముష్టి 7 వేలకు నోటిఫికేషన్ ఇచ్చారని.. ఇన్నాళ్లు గుడ్డి గుర్రాలకు పళ్లు తోమి ఇప్పుడు లేచారంటూ సెటైర్లు వేశారు. ఓట్లు కావాలని సిద్ధం అని జగనన్న బయలు దేరాడు. దేనికి సిద్ధం సార్ అని అడుగుతున్నాం, మద్య నిషేధం అని కల్తీ మద్యం అమ్మడానికా ? ఉద్యోగాల పేరు చెప్పి మళ్ళీ మోసం చెయడానికా? అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని మళ్ళీ 8 లక్షల కోట్లు అప్పులు చేయటానికి సిద్ధమా, ప్రజలను మళ్ళీ మోసం చేయడానికా? మీరు సిద్ధం అయితే మిమ్మల్ని ఇంటికి పంపడానికి ఏపీ ప్రజలు సిద్ధం అన్నారు షర్మిల. రాష్ట్రాన్ని డ్రగ్స్ కి అడ్డాగా మార్చి కంటైనర్ లో డ్రగ్స్ తరలిస్తున్నారని ఆరోపించారు.

# జనసేన పార్టీలోకి వలసలు

**పరవాడ** పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలం మొగలిపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో లో భాగంగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు బీజేపీ అభ్యర్థి సీఎం రమేష్ బాబు, పెందుర్తి నియోజకవర్గం కూటమి జనసేన పార్టీ అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు ,పెందుర్తి నియోజకవర్గం ఇన్ చార్జి గండి బాబ్జీ సమక్షంలో అనకాపల్లి జిల్లా పంచాయతీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ,ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు అధ్వర్యంలో ముత్యాలమ్మపాలెం గ్రామానికి చెందిన 40 మత్స్యకార కుటుంబాలు వైసిపి ని విడి జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు మరియు మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

## ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం

**పరవాడ** పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో సార్వత్రిక ఎన్నికల కోడ్ కారణంగా ఎటువంటి తీర్మానాలు చెయ్యలేదు. ఈ సమావేశం లో వ్యవసాయం , విద్య, ఆరోగ్య , నీటిపారుదల , గృహ నిర్మాణ, తదితర శాఖల పై పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మా లక్ష్మీ మండల అధికారుల తో సర్పంచ్ లు, ఎంపీటీసీ లు వారి పంచాయతీ సమస్యలకు మరియు శాఖల పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రతి గ్రామ పంచాయతీ లో వేసవి కాలం సమయంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులుకు సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, పరవాడ మండల వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు , ఎంపీడీఓ కీర్తి స్పందన, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బేతంచర్లలో కోతుల బెడద

### కోతుల బెడదన నివారించడంలో అధికారుల వైఫల్యం

**బేతంచర్ల :** బేతంచర్ల పట్టణంలో కోతుల బెడద ఎక్కువై ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతిరోజు కోతులు తమ ఇళ్లలోకి చొరబడి వస్తువులను పగలగొడుతూ పిల్లలపై పెద్దలపై దాడులు చేస్తున్నాయని పట్టణంలోని సంజీవ నగర్, హనుమాన్ నగర్, కొత్త బస్టాండు ఉన్న మహాత్మా గాంధీ నగర్ లో ఉచ్చలవిడిగా కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతూ పిల్లల చేతిలో ఏదైనా తినుబండారం కనిపిస్తే చాలు పిల్లలపై దాడులు చేస్తూ వాటిని లాక్కొని వెళ్తున్నాయని అంటున్నారు.

మొన్నటికి మొన్న డోన్ పట్టణంలో కోతుల బారినపడి చాలామంది గాయాలపాలై ఆసుపత్రిలో చేరిన విషయం విధితమే అందులోనూ ఒక జర్నలిస్టు కూడా కోతుల బారినపడి గాయపడ్డాడు అదే తరహాలో పట్టణంలో ఇంత జరుగుతున్నా కూడా బేతంచర్ల లోని నగర పంచాయతీ అధికారులు మాత్రం అటువైపు కూడా తొంగి చూడకపోవడం శోచనీయమని అంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి కోతుల గుంపును బంధించి కాలనీవాసులకు కోతుల నుండి విముక్తి కలిగించాలని కోరుతున్నారు.

# తండేల్ ఓటీటీ రైట్స్

# 40కోట్లు



ఒకవైపు సినిమాలతో అలరిస్తూనే ఇటీవల 'దూత' వెబ్‌సిరీస్‌తో మెప్పించారు యువ కథానాయకుడు నాగచైతన్య. ఆయన ప్రధాన పాత్రలో చందూ మొండేటి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'తండేల్' . సాయిపల్లవి కథానాయిక. అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచి భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దేశభక్తి అంశాలతో నిండిన రా రస్టిక్ ప్రేమకథతో ఇది తెరకెక్కుతోంది. చైతన్య ఇందులో రాజు అనే మత్స్యకారుడిగా కనిపించనున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఓటీటీ డీల్ పూర్తయింది. చైతూ కెరీర్‌లోనే అత్యధికంగా రూ.40 కోట్లకు ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ మూవీ రైట్స్‌ను దక్కించుకుంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న 'తండేల్' తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. థియేట్రికల్ రన్ ముగిసిన తర్వాత నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. సినిమా ప్రారంభానికి ముందు క్షేత్రస్థాయిలో ఎన్నో అంశాలను పరిగణనలోకి తీసుకుని, స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు దర్శకుడు చందూ మొండేటి. సినిమా సెట్స్‌పైకి వెళ్లిన తర్వాత షూటింగ్‌ను పరుగులు పెట్టిస్తు న్నారు. ఎప్పటికప్పుడు అప్‌డేట్స్, స్టిల్స్‌ను చిత్ర బృందం పంచుకుంటోంది. ఇంతకు ముందె ప్పుడూ చేయని సరికొత్త పాత్రలో చైతూ.. సాయిపల్లవి డీగ్లామర్ లుక్స్‌లో కనిపించనున్నారు. కొన్ని రోజుల కిందట హైదరాబాద్‌లో జరిగిన షెడ్యూల్‌లో నాగచైతన్యపై ఓ భారీ పోరాట ఘట్టాన్ని తెరకెక్కించారు. ఇది సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలిచే యాక్షన్ సీక్వెన్స్ అని చిత్రవర్గాలు తెలిపాయి. ప్రముఖ స్టంట్ మాస్టర్ సుప్రీమ్ సుందర్ ఈ ఎపిసోడ్‌కు నేతృత్వం వహించారు. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు సమకూరుస్తున్న 'తండేల్'ను బన్ని వాసు నిర్మిస్తున్నారు.

# ముద్దు సీన్స్‌కు నేను దూరం

## – మృణాల్ ఠాకూర్



తన నటనతో అభిమానుల్ని సొంతం చేసుకుని వరుస అవకాశాలు అందుకుంటున్నారు నటి మృణాల్ ఠాకూర్. 'సీతారామం'తో దక్షిణాదిలో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె ముద్దు సన్నివేశాల గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'రొమాంటిక్ సీన్స్‌లో నటించడం నాకు సౌకర్యవంతంగా ఉండదు. ముద్దు సన్నివేశాలు ఉన్న కారణంగా కొన్ని సినిమాలు వదులుకున్న సందర్భాలూ ఉన్నాయి. అలాంటి వాటిలో నటించడం నా తల్లిదండ్రులకు నచ్చదు. అందుకే నో చెప్పాను. అటువంటి సన్నివేశాల్లో నన్ను చూస్తే వాళ్లు ఏమనుకుంటారో అని భయం వేసేది. అది కథలో భాగమేనని మంచి పాత్ర అయినప్పుడు ఈ కారణంగా సినిమాలో వదులుకోలేనని వాళ్లకు వివరించాను. దీంతో అంగీకరించారు. కానీ, ఆ సన్నివేశాలకు నో చెప్పడం కారణంగా ఎన్నో మంచి అవకాశాలు చేజారిపోయాయి' అని మృణాల్ చెప్పారు. ఇటీవల ఆమె ఓ ఆంగ్లమీడియాతో మాట్లాడుతూ కెరీర్ ప్రారంభం రోజులను గుర్తుతెచ్చుకున్నారు. ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలోనే ఒక భారీ ప్రాజెక్ట్‌లో తనకు అవకాశం వచ్చిందని.. కొన్ని కారణాల వల్ల దాన్ని వదులుకున్నట్లు చెప్పారు. ఇంటిమేట్ సీన్స్ ఉన్న కారణంగానే ఆ భారీ ప్రాజెక్ట్‌ను మృణాల్ రిజక్ట్ చేసిందని నెటిజన్లు అభిప్రాయ పడుతున్నారు. మృణాల్ చివరగా విజయ్ దేవరకొండతో కలిసి 'ఫ్యామిలీ స్టార్' లో నటించారు. ప్రస్తుతం ఈ చిత్రం 'అమెజాన్ ప్రైమ్ వీడియో' లో స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగు, తమిళ భాషల్లో అందుబాటులో ఉంది.

## బాలీవుడ్ స్టార్స్‌తో

# ఎన్టీఆర్

టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ త్వరలోనే 'వార్2'తో బాలీవుడ్‌లోనూ సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. ఈ సినిమా చిత్రీకరణ కోసం ఆయన ముంబయి వెళ్లారు. అక్కడ జరిగే పార్టీలకు కూడా హాజరవుతూ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. 28న ఆదివారం బీటౌన్ స్టార్స్ అందరూ కలిసి చేసుకున్న డిన్నర్ పార్టీలో తారక్ మెరిశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ స్టార్స్ రణ్‌బీర్ కపూర్, అలియాభట్, హృతిక్‌రోషన్, కరణ్‌జోహార్‌లు ఏర్పాటు చేసిన పార్టీకు ఎన్టీఆర్ తన భార్యతో కలిసి వెళ్లారు. అక్కడకు వచ్చిన ఫ్యాన్స్‌తో సెల్ఫీలు దిగారు. 'బ్రహ్మాస్త్ర' దర్శకుడు అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కుతోన్న 'వార్2'లో ఎన్టీఆర్



కూడా కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని యశ్‌రాజ్ స్పై యూనివర్స్ నిర్మిస్తోంది. ఇందులో తారక్ రా ఏజెంట్‌గా కనిపించనున్నారు. ఈ యాక్షన్ సినిమాలో కియారా అద్వాణీ కథానాయిక. 2025 రిపబ్లిక్ డే సందర్భంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దీనితో పాటు కొరటాల శివ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'దేవర'తోనూ ఎన్టీఆర్ బిజీగా ఉన్నారు. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించున్నారు. ఈ చిత్రం సముద్ర తీర ప్రాంతం నేపథ్యంలో పూర్తిస్థాయి యాక్షన్‌తో రెండు భాగాలుగా అలరించనుంది. మొదటి భాగాన్ని అక్టోబరు 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

# ఆ ఒక్కటి అడక్కు

# ప్రమోషన్స్ మొదలు



అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లా జంటగా నటించిన చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకత్వం వహించిన ఈ సినిమా మే 3న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమైంది. ఈ క్రమంలో చిత్రంలో నటించిన హీరో హీరోయిన్లతో సినిమా ప్రమోషన్ కార్యక్రమాలలో పాల్గొంటూ టీవీలతో పాటు యూట్యూబ్ ఛానళ్లకు ప్రత్యేక ఇంటర్వ్యూలూ ఇస్తూ బిజీగా గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో 'ఆ ఒక్కటీ అడక్కు సినిమా అంశాలతో పాటు ఇతర ముఖ్య విషయాలు, సోషల్ మీడియాల్లో వైరల్ అవుతున్న వాటిపై క్లారిటీ ఇచ్చారు. అయితే అల్లరి నరేశ్ జూ.న్టీఆర్ నటిస్తోన్న 'దేవర' సినిమాలో ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్లు గత కొంత కాలంగా నెట్టింట వార్తలు హల్‌చల్ చేస్తుండడంతో ఆ వార్తలపై నరేశ్ మొట్టమొదటి సారి నోరు విప్పి అసలు విషయం చెప్పారు. దేవర సినిమా ఆఫర్ నా వద్దకు రాలేదని, అసలు ఆ విషయమే నాకు తెలియదని అన్నారు.. ఛాన్స్ వస్తే వదులుకోనన్నారు. ఇప్పటికే మహేశ్ బాబుతో మహర్షి, నాగార్జున నా సామిరంగ సినిమాల్లో నటించానని, కథ బాగుంటే ఏ హీరో చిత్రంలోనైనా నటిస్తానని.. ఈ విషయంలో నాకు ఎలాంటి మొహమాటం లేదని స్పష్టం చేశారు. దిలాఉండగా.. సినిమా నేపథ్యం కూడా కథానాయకుడైన గణ (నరేష్) 25 రోజుల్లో పెళ్లి చేసుకోకుంటే జీవితాంతం బ్రహ్మచారిగా ఉండిపోతాడని ఒక పూజారి ద్వారా తెలుసుకుంటాడు. దీంతో అమ్మాయి కోసం వేట మొదలుపెడతారు. అదే సమయంలో గణ ఫరియా అబ్దుల్లాతో ప్రేమలో పడతాడు, ఆమెకు కూడా గణ అంటే ఇష్టం అంటుంది, ఇక నెక్ట్స్ పెళ్లే అని అనుకుంటున్న సమయంలో ఫరియా 'ఆ ఒక్కటీ అడక్కు' అని సున్నితంగా తిరస్కరిస్తుంది. ఇంకేముంది దానితో గణ కథ మళ్ళీ మొదటికి వస్తుంది, అమ్మాయి కోసం వేట మొదలవుతుంది. చివరకు గణ కథ ఏమైంది, ఎటు తిరిగింది అనే విషయాలన్నీ వినోదభరితంగా తెరకెక్కించారు..

## ఫాల్కే ఫిల్మ్‌ఫెస్టివల్‌కు

# పొలిమేర-2 ఎంపిక



చిన్న సినిమాగా విడుదలై మంచి ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది 'మా ఊరి పొలిమేర'. దీనికి కొనసాగింపుగా 'పొలిమేర2' ను తెరకెక్కించారు. తాజాగా ఈ సీక్వెల్ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. సినీ ప్రపంచంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్'లో ఈ చిత్రాన్ని ప్రదర్శించనున్నారు. అధికారికంగా ఈ విషయం ప్రకటిస్తూ దర్శకుడు పోస్ట్ పెట్టారు. 'ఎంతో ఆనందంగా ఉంది. ప్రేక్షకుల ఆదరణతోనే ఇది సాధ్యమైంది' అని తెలిపారు. దీంతో నెటిజన్లు చిత్రబృందానికి శుభాకాంక్షలు చెబుతున్నారు. దిల్లీ వేదికగా త్వరలోనే ఈ అవార్డుల వేడుక జరగనుంది. 'మా ఊరి పొలిమేర'లో సత్యం రాజేశ్, బాలాదిత్య, కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను ప్రధాన పాత్రలు పోషించారు .తొలి భాగం నేరుగా ఓటీటీ (డిస్నీ,హాట్‌స్టార్)లో విడుదల చేయగా రెండో భాగాన్ని థియేటర్లలో విడుదల చేసి కొత్త ట్రెండ్ క్రియేట్ చేశారు. చేతబడి ఇతివృత్తంగా ఈ రెండు సినిమాలను డాక్టర్ విశ్వనాథ్ తెరకెక్కించారు. ఈ క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్ మూడో భాగం కూడా త్వరలోనే రానుంది.

# మహిళా అభ్యర్థులే కరువయ్యారా..?

## - ప్రధాన పార్టీల నుంచి బరిలో ఆరుగురే




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రస్తుతం దేశంలో పార్లమెంట్ ఎన్నికలు కొనసాగుతున్నాయి. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల పండగ జరుగుతోంది. ఇందులో భాగంగా తెలంగాణలోని లోక్ సభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. అయితే ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలో మహిళలకు అరకొరగానే సీట్లు కేటాయించాయి. అనేక రంగాల్లో మహిళల ప్రధాన్యత పెరుగుతున్నా ఇంకా రాజకీయ రంగంలో వారు వెనకబడే ఉన్నారు. మహిళలకు తాము ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నామని చెప్పుకుంటున్న ప్రధాన పార్టీలు కూడా టికెట్ల కేటాయింపుల సమయంలో పూర్తి వివక్షనే చూపిస్తున్నాయి. తెలంగాణలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన పార్టీల నుంచి కేవలం ఆరుగురు మహిళా అభ్యర్థులు మాత్రమే బరిలో ఉన్నారు. ఇందులో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఉన్నారు. ఈ మూడు పార్టీలు తెలంగాణలో ఉన్న 17 స్థానాల్లో బరిలో నిలిచాయి. వాస్తవానికి ఈ మూడు పార్టీల నుంచి సుమారు 51 మంది మహిళలు టికెట్లు ఆశించారు. కానీ టికెట్ల కేటాయింపుల సమయంలో వారికి పూర్తిగా అన్యాయమే జరిగిందని చెప్పవచ్చు. టికెట్లు ఆశించిన మహిళల్లో 88 శాతం మందికి మాత్రమే పార్టీలు నిరాశే మిగిలిచ్చాయి. కేవలం 12 శాతం మందికే టికెట్లు కేటాయించాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీ ముగ్గురికి, బీజేపీ ఇద్దరికి, బీఆర్ఎస్ ఒకరికి మాత్రమే టికెట్ కేటాయించింది. ప్రధానమైన ఈ మూడు పార్టీలే మహిళలకు మొండి చేయి చూపిస్తే ఇక మిగితా పార్టీల గురించి చెప్పక్కర్లేదు. చిన్న చిన్న పార్టీలు కూడా మహిళలకు టికెట్ల కేటాయింపులో పెద్దగా ఇంట్రెస్ట్ చూపలేదు. ఇక టికెట్లు పొంది, బరిలో నిలిచిన వారిలో బీజేపీ నుంచి కొంపెల్ల మాధవీలత, డీకే అరుణ ఉన్నారు. వీరిలో ఒకరు మహబూబ్ నగర్ నుంచి పోటీ చేస్తే, మరొకరు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీకి పోటీగా హైదరాబాద్ లోక్ సభ బరిలో నిలిచారు. ఇక కాంగ్రెస్ పార్టీ తరుపున ఆదిలాబాద్ నుంచి ఆత్రం సుగుణ పోటీ చేస్తున్నారు. వరంగల్ లోక్ సభ స్థానం నుంచి తెలంగాణ మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి కూతురు, కడియం కావ్య బరిలో నిలిచారు. మల్కాజ్ గిరి నుంచి పట్నం సునీత పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్ తరపున మహబూమాబాద్ నుంచి మాలోత్ కవిత బరిలో నిలిచారు. ఇక మిగిలిన స్థానాల్లో ప్రధాన పార్టీల నుంచి పురుషులే బరిలో ఉన్నారు.

అయితే గత లోక్ సభ ఎన్నికల్లో మహిళా అభ్యర్థుల సంఖ్య ఇప్పటితో పోలిస్తే కాస్త మెరుగ్గానే ఉంది. 2019లో మూడు ప్రధాన పార్టీల నుంచి 25 మంది బరిలో నిలిచారు. 2014 ఎన్నికల్లో 12 మంది మహిళలు పోటీలో ఉన్నప్పటికీ ప్రధాన పార్టీ అయిన బీఆర్ఎస్ నుంచి కల్వకుంట్ల కవిత మాత్రమే పోటీ చేశారు. ఆమె నిజామాబాద్ స్థానం నుంచి పోటీ చేసి విజయం కూడా సాధించారు. మహిళలకు రాజకీయ రంగంలో ప్రధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేసే పార్టీలే ఎన్నికల టికెట్ల కేటాయింపు సమయంలో మాత్రం వెనకడుగు వేస్తున్నాయని ప్రస్తుత పరిస్థితులను చూస్తే అర్థమవుతోంది.

# అడ్డగుట్టలో అక్రమ నిర్మాణాలకు అండ ఎవరు..?

- టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగల్లో
- అక్రమ నిర్మాణాలకు పూర్తిగా సహకరిస్తున్న సిబ్బంది
- జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి
- 40 గజాలలో 4 అంతస్తుల నిర్మాణమా
- గల్లీ చిన్నది భవనం పెద్దది అన్నట్లుగా మారిన పైన
- ఏసీపీ రజిత దృష్టికి రాని అక్రమ నిర్మాణం
- ఏసీపీ దృష్టికి రాని అక్రమ నిర్మాణాలు అనేకం
- సిబ్బంది మేనేజ్ తో అక్రమ నిర్మాణాల జోరు
- లక్షల్లో దండుకుంటున్న సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది
- పత్రికలో కథనాలు వచ్చిన తూతూ మంత్రంగా కూల్చివేతలే సిబ్బంది చేతివాటం
- ఎకూల్చిన వారం రోజుల్లోనే యధవిధిగా నిర్మాణం అంతా లంచాలమయం



**తార్నాక (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ నియోజవర్గంలో ఆడ్డగుట్ట డివిజన్ నుందు ప్రజాప్రతినిధులు, అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణ దారులు రెచ్చిపోతున్నారని స్థానికులు వాపోతున్నారు. రేకుల ఇళ్లు కట్టుకుంటేనే అనుమతులు లేవని, రోడ్డుపై నిర్మాణ సామగ్రి వేశారని తట్ట పార తీసుకొని వెళ్ళి జరిమానా విధించే సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఈ అక్రమ బహులంతస్తు భవనంపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేంటి.? అక్రమ నిర్మాణాల ద్వారా మధ్యవర్తులను ఏర్పాటు చేసి జేబులు నింపుకుంటున్నారు. ప్రభుత్వ రాబడికి భారీగా గండి కొడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అదే కోవలో అడ్డగుట్ట డివిజన్లో పరిధిలో జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపణ అందులో భాగంగా కేవలం 40గజాల స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఏకంగా 4 అంతస్తుల భవనం నిర్మించడమే కాకుండా దానికి లిఫ్ట్ ను కూడా ఏర్పాటు చేసుకుంటున్నప్పటికి టౌన్ ప్లానింగ్ ఆధికారులు చోద్యం చూస్తున్నారు. ఏ సెక్షన్ లో గోకుల్ అపార్ట్ మెంట్ వెనుక వైపున ఇంటి నెంబర్ : 10-4-ఏ/542 పక్కన జరుగుతున్న ఈ నిర్మాణానికి సంబంధించిన స్థలం ఇటీవలనే స్థానికేతరుడు కొనుగోలు చేసి నిర్మిస్తున్నట్లు బస్తీ వాసులు తెలుపుతున్నారు. అమ్మకం కోసం లేదా అద్దెలకు ఇవ్వడం కోసమే టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండతో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఈ భవనంలో రేపు అద్దెకు దిగిన వారి వాహనాలను ఎక్కడ పార్క్ చేస్తారని వారు ప్రశ్నిస్తున్నారు.

చిన్న గాల్లీని మరింత చిన్నది చేస్తున్నాడని భవనం విషయంలో స్థానికులు జీహెచ్ఎంసి అధికారులకు పిర్యాదు చేయగా వారు చూసి ఎలాంటి చర్యలు తీసుకోకుండా అక్రమ నిర్మాణదారులతో ఆర్థిక లావాదేవీల ఒప్పందం చేసుకున్నట్లు సానికులు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు వచ్చి వెళ్లిపోయిన తరువాత భవన యజమాని బస్తీ వసూలమీద ఆగ్రహం వ్యక్తం చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డారని చెబుతున్నారు. ఈ విషయం కూడా బహిరంగంగా చెప్పడానికి వారు భయపడుతున్న పరిస్తితి ఇక్కడ నెలకొంది. బస్తీ వాసుల ముందే నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేసుకోవాలని, బయటి నుండి రంగులు వేయించుకొని నిదానంగా లోపల పనులు చేయించుకోవాలని జీహెచ్ఎంసి సిబ్బంది నిర్మాణదారునికి సలహాలిస్తుందడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఏసిపి స్పందించి అక్రమ నిర్మాణంపైన అదే విధంగా అమ్యమ్యాలకు అలవాటు పడి అక్రమ నిర్మాణ దారుడికి సహకరిస్తూ ప్రభుత్వ రాబడికి గండి కొడుతున్న అధికారులు, సిబ్బంది పైన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కేసీఆర్ నిజస్వరూపం ఎవ్వరికీ తెలియదు

## - 3 నెలల్లో అద్భుతం జరగబోతోంది

**వరంగల్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు. హనుమకొండలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో పాల్గొన్న కడియం శ్రీహరి సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేయాలని మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చూస్తున్నారని కడియం శ్రీహరి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి మధ్యే పోటీ ఉందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి కనీసం డిపాజిట్ కూడా దక్కదంటూ శ్రీహరి తెలిపారు. ముందునుంచి వరంగల్ అంటే కేసీఆర్‌కు ఒకరకమైన వివక్ష అని ఇక్కడ ప్రశ్నించే వాళ్లు, ఉద్యమించే వాళ్లు ఎక్కువగా ఉంటారని అందుకే వాళ్ల గొంతునొక్కాలన్న కుట్రతో ఆరు ముక్కలు చేశారని చెప్పుకొచ్చారు. కేసీఆర్ నిజస్వరూపం ఎవ్వరికీ తెలియదని.. లోపల ఎన్నో కుట్రలు పెట్టుకుని బయటకు మాత్రం వేరేలా కనిపిస్తారంటూ కడియం చెప్పుకొచ్చారు. ప్రజలకు ఏమాత్రం పరిచయం లేని వ్యక్తిని తీసుకువచ్చి ఎంపీగా పోటీ చేపిస్తున్నారని కడియం చెప్పుకొచ్చారు. అయితే రాబోయే 3 నెలల్లో రాష్ట్రంలో అద్భుతం జరగనుందని శ్రీహరి తెలిపారు. మూడు నెలల్లో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా లేకుండా పోతుందని జోస్యం చెప్పారు. తెలంగాణ ప్రజలను మోసం చేసింది కేసీఆర్ అని పదేళ్లలో హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాలు కల్వకుంట్ల కుటుంబ సభ్యుల పేర్ల మీద, బినామీల పేర్ల మీదికి ఎలా వచ్చాయని ప్రశ్నించారు. అధికారులను లొంగదీసుకుని, భూయజమానులను బెదిరించి వేల ఎకరాలను కబ్జా చేశారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులు, లిక్కర్ స్కాం కేసులను కేసీఆర్ కుటుంబం ఎదుర్కొంటుందని కడియం శ్రీహరి చెప్పుకొచ్చారు. కవిత నిర్దోషి అయితే ఎందుకు బెయిల్ దొరకడం లేదు అని కేసీఆర్‌ని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీకి మధ్య లోపాయికారి ఒప్పందం జరిగిందని అందులో భాగంగానే తాటికొండ రాజయ్యకు కేసీఆర్ టికెట్ ఇవ్వలేదని ఆరోపించారు. కడియంను తిట్టడానికే రాజయ్యను కేసీఆర్ జీతానికి పెట్టుకున్నాడని మండిపడ్డారు. భూకబ్జాలు చేసిన కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు వదిపెట్టొద్దని కడియం శ్రీహరి తెలిపారు.



## పదేళ్ల మోడీ పాలనలో

# దేశం ఎంతో అభివృద్ధి

- దేశప్రజలు మరోసారి మోడీ పాలననే కోరుకుంటున్నారు
- మల్కాజ్‌గిరి ఎంపీగా ఈటెలను భారీ మెజార్టీతో గెలిపించండి
- నిజాంపేట్‌లో బీజేపీ రోడ్‌షోలో కేంద్ర మంత్రి జేపీ నడ్డా



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** గడిచిన పదేళ్ల కాలంలో ప్రధాని నరేంద్రమోడీ పాలనలో భారతదేశం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించి ప్రపంచ దేశాల మన్ననలు పొందిందని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఉద్ఘాటించారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్‌లో మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు కోరుతూ నిర్వహించిన భారీ రోడ్‌షో కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్‌రెడ్డిలు హాజరయ్యారు. నిజాంపేట్‌లోని భవ్యాస్ ఆనంద్ నుండి ప్రారంభమైన ఈ ప్రచార ర్యాలీలో కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు బీజేపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. భవ్యాస్ నుండి నిజాంపేట్ బస్టాప్ వరకు కొనసాగిన ఈ రోడ్‌షో కేంద్ర మంత్రులు నడ్డా, కిషన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్‌లు ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారం నిర్వహించారు. రోడ్‌షోలో గిరిజన మహిళల ఆటపాటలు, పోతరాజుల విన్యాసాలు, డప్పు కళాకారుల బృందాల ఆటపాటలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం నిజాంపేట్ బస్టాప్ వద్ద కేంద్ర మంత్రి జేపీ నడ్డా ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ ప్రజల అభ్యున్నతి కోసం ప్రధాన్‌మంత్రి ఆవాస్‌యోజన, అటల్ పెన్షన్ యోజన, ఆయుష్మాన్ భారత్ యోజన, పీఎం సురక్ష భీమా యోజన, బేటీ బచావో, బేటీ పడావో, పీఎం స్వానిధి, మిషన్ కర్మయోగి, ఉజ్వల యోజన, ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ వంటి ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎప్పుడూ యుపీఎ ప్రభుత్వం చేయని విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాభివృద్ధి, దేశాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. శత్రుదేశాలు మన దేశంపై దాడులు చేయాలంటే వణికిపోతున్నాయని, అంతటి పటిష్ట రక్షణ వ్యవస్థను ప్రధాని నరేంద్రమోడీ దేశంలో నెలకొల్పారని కొనియాడారు. ఎన్నో ఏళ్ల నాటి అయోధ్య రామమందిరం నిర్మాణం, త్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370 రద్దు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు, వాటి అమలు కేవలం మోడీకే సాధ్యమైందని పేర్కొన్నారు. దేశప్రజలందరూ మరోసారి భారత్‌కు మోడీనే హ్యాట్రిక్ ప్రధానిగా కావాలని కోరుకుంటున్నారని కేంద్రమంత్రి జేపీ నడ్డా తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేయడం వల్ల ఎలాంటి లాభం లేదని, తెలంగాణ ఉద్యమకారుడు, నిరంతరం ప్రజల కోసం పోరాడే నిస్వార్థ సేవకుడు, మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్‌ను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను కేంద్ర మంత్రి నడ్డా కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కే. మాధవి, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, నిజాంపేట్ బీజేపీ అధ్యక్షులు ఆకుల సతీష్, తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఈ రోడ్‌షోలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో జోకర్ గాళ్ళు, బ్రోకర్ గాళ్ళు

## - కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి



**సిద్దిపేట (ప్రశ్న న్యూస్):** పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా చేర్యాల పట్టణంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మద్దతుగా కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ మసమావేశంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో జోకర్ గాళ్ళు, బ్రోకర్ గాళ్ళు ఎక్కువని విమర్శించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామలో దొంగ ఓట్లతో గెలించడని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌తో, గతంలో బీఆర్ఎస్ గెలవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కొనసాగుతోందన్నారు. చేర్యాల ప్రజలు డివిజన్ స్థాయి పనులకు పలు దిక్కులకు వెళ్లడం వల్ల ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో హరీష్ రావు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సోనియాగాంధీని ఒప్పించి తెచ్చిన దానిలో తన పాత్ర ఉందని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని 100? అమలు చేయడం కోసం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు కృషి చేస్తున్నారన్నారు. రేషన్ కార్డులు, పెన్షన్లు ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. గతంలో ఎంపీగా ఉన్న రోజుల్లో ప్రతి గ్రామానికి మంచినీళు కోసం బోరులు వేయడం జరిగిందని.. అలాగే వృద్ధులకు ఉచిత అనాథ ఆశ్రమం నిర్మించానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

# బిఆర్ఎస్‌కు గుత్తా ఫ్యామిలీ షాక్

## - కాంగ్రెస్‌లో చేరిన అమిత్‌రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. బీఆర్ఎస్ వీడుతున్న నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. తాజాగా గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ దీప్‌దాస్ మున్షి నాయకత్వంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఎప్పటి నుంచో నలుగుతున్న విషయానికి ఇప్పుడు క్లారిటీ వచ్చింది. బీఆర్ఎస్‌లో ఉంటున్న గుత్తా ఫ్యామిలీ ఎట్టకేలకు కాంగ్రెస్ గూటికి చేరింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ గుత్తా ఫ్యామిలీ కనీసం లోక్‌సభ ఎన్నికల్లోనైనా టికెట్ వస్తుందని భావించారు. అయితే అనూహ్యంగా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో లెక్కలు పూర్తిగా మారిపోయాయి. అప్పటి వరకు లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి సిద్ధమైన గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు అమిత్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే ఉద్దేశం తనకు లేదని నేరుగా అధినాయకత్వానికి చెప్పేశారు. అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. చివరకు కాంగ్రెస్ పార్టీలే చేరిపోయారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588